WANTED
స్టాఫ్ రిపోర్టర్లు & విలేకర్లు కావలెను
చిత్తూరు, తిరుపతి, నెల్లూరు జిల్లాలు ప్రధాన కేంద్రంగా వెలువడుతున్న
స్వర్ణసాగరం దినపత్రికలో
పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు
జిల్లా కేంద్రాలలో స్టాఫ్ & రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం, అర్హతను బట్టి ప్రాధాన్యత ఇవ్వబడును
సంప్రదించండి : 94403 52036, 9949329705

మా కలం - సామాన్యుడి బలం
# స్వర్ణసాగరం
www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక
ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 244 | పేజీలు : 8 | ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్ | శనివారం 30 ఆగస్టు 2025 | వెల : 2-00

## పార్టీని నిలబెట్టేందుకే
# సినిమాలు చేస్తున్నా



- వైకాపావి విధ్వంసంతో కూడిన విధానాలు.. మనవి సామాజిక స్పృహ కలిగిన కార్యక్రమాలు
- కార్యకర్తలతో జనసేన అధినేత పవన్ కల్యాణ్
- నలుగురు మెచ్చేవి, పదిమందికి ఉపయోగపడే అంశాలనే జనసేన పార్టీ ముందుకు తీసుకెళుతుంది
- కొన్ని సిద్ధాంతాలతో ఏర్పడిన జనసేన పార్టీ కులం పార్టీ లేదా కుటుంబ పార్టీ కాదు
- ప్రజల ఆశలను ముందుకు తీసుకెళ్లగలిగే పార్టీ

స్వర్ణసాగరం విశాఖపట్నం

'అక్రమ మైనింగ్, ప్రకృతి విధ్వంసం, అవినీతి వంటివి వైకాపా విధానాలైతే, సామాజిక స్పృహతో కూడిన కార్యక్రమాలు నిర్వహించడం జనసేన పార్టీ విధానాలు' అని ఆ పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. 'సేనతో సేనాని' రెండోరోజు కార్యక్రమానికి శుక్రవారం రాష్ట్రంలోని 25 లోక్‌సభ నియోజకవర్గాల నుంచి జనసైనికులు, వీరమహిళలు, ఇతర ప్రతినిధులు విశాఖ తరలివచ్చారు. జనసేన పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్‌తో కలిసి పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. నలుగురు మెచ్చేవి, పదిమందికి ఉపయోగపడే అంశాలనే జనసేన పార్టీ ముందుకు తీసుకెళుతుందన్నారు. కొన్ని సిద్ధాంతాలతో ఏర్పడిన జనసేన పార్టీ కులం పార్టీ లేదా కుటుంబ పార్టీ కాదని, ప్రజల ఆశలను ముందుకు తీసుకెళ్లగలిగే పార్టీ అని స్పష్టంచేశారు. 2008 నుంచి ఎన్నో అంశాలను చూశా. 2009లో - మిగతా3లో



## రాహుల్ సభపై
# దుమారం

- ప్రధాని మోదీ తల్లిపై కొందరు దుర్భాషలాడినట్టు ఆరోపణలు
- బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తల ఘర్షణ
- పట్నాలో రాహుల్ గాంధీపై కేసు
- రాహుల్ క్షమాపణ చెప్పాలన్న షా
- ఓటర్ అధికార్ యాత్రకు బ్రహ్మరథం అందుకే బీజేపీ కుట్రలు: కాంగ్రెస్

## సివిల్ దుస్తుల్లో..
# పోలీస్ విధులా?

- అలా వచ్చి లా అండ్ ఆర్డర్ విధులు నిర్వర్తిస్తామంటే కుదరదు
- అసలు..ఇంటెలిజెన్స్ అధికారులకు లా అండ్ ఆర్డర్‌తో పనేముంది?
- వారు ఉన్నది కేవలం ప్రభుత్వానికి సమాచారం ఇవ్వడానికే.. బనియన్లు, డ్రాయర్లు, టీ షర్ట్‌లు వేసుకుని పోలీసులమంటే ఎలా?
- సివిల్ దుస్తుల్లో వచ్చి అరెస్ట్ చేయడం 'సుప్రీం' తీర్పునకు విరుద్ధం.. నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డిపై అక్రమ కేసులో పోలీసుల తీరును ఆక్షేపించిన హైకోర్టు



## 1991 లోక్‌సభ ఎన్నికల్లో నన్ను మోసపూరితంగా ఓడించారు
కర్ణాటక సీఎం సిద్దరామయ్య

## టీడీపీ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి హత్యకు
# రౌడీషీటర్ల కుట్ర?



- సంభాషణల వీడియో వెలుగులోకి
- వీడియాలో కనిపించిన రౌడీషీటర్ శ్రీకాంత్ అనుచరుడు జగదీశ్
- "రూరల్ ఎమ్మెల్యేను లేపేస్తే డబ్బే డబ్బు.." అంటూ ఓ రౌడీషీటర్ చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి

స్వర్ణసాగరం నెల్లూరు

నెల్లూరు రూరల్ నియోజకవర్గం టీడీపీ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి హత్యకు రౌడీ షీటర్లు కుట్ర పన్నారా?. ఆయనను హతమార్చే విషయంపై చర్చించుకున్నారా?. అంటే.. తాజాగా ఎమ్మెల్యేను ఉద్దేశించి రౌడీషీటర్లు మాట్లాడుకున్న వీడియో వెలుగులోకి రావడంతో ఔననే సమాధానమే వినిపిస్తోంది. "రూరల్ - మిగతా3లో

# సదస్సులు, ట్యాబ్‌ల కొనుగోలులో అక్రమాలు

## దొంగ లెక్కలతో సంజయ్ బిల్లులు మంజూరు చేశారు
## వాదనలు వినిపించిన ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్
## కస్టడీ పిటిషన్‌పై ముగిసిన వాదనలు, 1న వెలువడనున్న తీర్పు


సంజయ్

స్వర్ణసాగరం అమరావతి

'ఐపీఎస్ అధికారి సంజయ్.. సీఐడీ డీజీగా ఉన్న సమయంలో ఎస్సీ, ఎస్టీ చట్టంపై అవగాహన సదస్సుల పేరిట దొంగ లెక్కలు చూపించి బిల్లులు మంజూరు చేయించారు. సీఐడీ నిర్వహించిన వాటిని ప్రైవేటు సంస్థకు కాంట్రాక్ట్ ఇచ్చి చేయించినట్లు దస్త్రాలు సృష్టించారు. సంజయ్ ఆదేశాలతోనే కాంట్రాక్టర్‌కు బిల్లులు మంజూరయ్యాయి' అని ప్రత్యేక పీపీ వాదించారు. ఈ నెల 26న సంజయ్ ఏసీబీ కోర్టులో లొంగిపోగా న్యాయాధికారి రిమాండ్ విధించారు. అప్పటి నుంచి విజయవాడలోని జిల్లా కారాగారంలో రిమాండ్‌లో ఉన్న సంగతి తెలిసిందే. వారం రోజుల కస్టడీ పిటిషన్‌పై శుక్రవారం విజయవాడ ఏసీబీ కోర్టులో వాదనలు జరిగాయి. ఈ సందర్భంగా ప్రత్యేక పీపీ వాదిస్తూ.. ఫైర్ సర్వీసెస్ డీజీగా ఉన్న సమయంలో 150 ట్యాబ్‌ల కొనుగోలుకు, వెబ్‌సైట్ నిర్వహణకు సాంత్రికా - మిగతా3లో



# జపాన్, భారత్ కలిస్తే అద్భుతాలే

- టోక్యోలో ఇండియా-జపాన్ ఎకనామిక్ ఫోరంలో ప్రధాని మోదీ
- ప్రపంచమంతా ఇప్పుడు భారత్ వైపే చూస్తోందన్న ప్రధాని
- త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతామని ధీమా
- చైనాతో సంబంధాల బలోపేతానికి భారత్ సిద్ధంగా ఉంది
- పరస్పర గౌరవం, ప్రయోజనాలే కీలకం అన్న ప్రధానమంత్రి మోదీ
- జపాన్ పర్యటనలో ఓ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడి
- ఎస్సీఓ సదస్సు కోసం చైనాలోని టియాంజిన్‌కు ప్రధాని పయనం
- భారత్-చైనా బంధం ప్రపంచ శాంతికి దోహదపడుతుందని వ్యాఖ్య
- ప్రపంచ ఆర్థిక స్థిరత్వానికి ఇరు దేశాల కలయిక అవసరం

# మెగా ప్రోత్సాహం




## పెట్టుబడి రూ.200 కోట్లు దాటితే మెగా హోదా
## ఫుడ్ ప్రాసెసింగ్, ఆక్వా గ్లోబల్ హబ్‌గా ఏపీ

- సరైన సమయం... సద్వినియోగం చేసుకోండి
- వచ్చే ఐదేళ్లలో లక్ష కోట్ల పెట్టుబడులు లక్ష్యం
- ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ 4.0 కింద ప్రోత్సాహకం
- ప్రతి నియోజకవర్గంలో పారిశ్రామిక పార్కులు
- 'ఇండియా ఫుడ్ మాన్యుఫ్యాక్చరింగ్' సదస్సులో ముఖ్యమంత్రి

స్వర్ణసాగరం విశాఖపట్నం

"ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ 4.0 కింద పరిశ్రమలకు ప్రోత్సాహకాలు అందిస్తున్నాం. రూ.200 కోట్లకు పైగా పెట్టుబడులు పెడితే, వాటిని మెగా ప్రాజెక్టులుగా పరిగణిస్తాం. మరిన్ని ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తాం. ఇదే సరైన సమయం. పెట్టుబడిదారులు సద్వినియోగం చేసుకోండి. ఆంధ్రప్రదేశ్‌కు తరలి రండి" అని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. ఫుడ్ ప్రాసెసింగ్, ఆక్వా, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలకు గ్లోబల్ హబ్‌గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతామన్నారు. 'భారత వాణిజ్య ప్రోత్సాహక మండలి' ఆధ్వర్యంలో విశాఖపట్నంలోని నోవాటెల్ హోటల్‌లో శుక్రవారం 'ఇండియా ఫుడ్ మాన్యుఫ్యాక్చరింగ్' సదస్సును సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. వచ్చే ఐదేళ్లలో ఆయా రంగాల్లో రూ.లక్ష కోట్ల పెట్టుబడులను సాధిస్తామన్నారు. వ్యవసాయ, అనుబంధ రంగాలను లాభదాయకంగా, సుస్థిరంగా మార్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో 2030 నాటికి భారత్‌లో 700 ట్రిలియన్ డాలర్ల టర్నోవర్ జరుగుతుందని అంచనా వేస్తున్నామన్నారు. దీనికోసం మరింత వేగంగా అడుగులు వేయాల్సి అవసరం ఉందని తెలిపారు. ఫుడ్ ప్రాసెసింగ్‌లో రాష్ట్ర వాటా ప్రస్తుతం 9శాతంగా ఉందని, జీఎస్డీపీలో వ్యవసాయం సహా అనుబంధ రంగాల వాటా 35 శాతంతో రూ.5.19 లక్షల కోట్లుగా ఉందని వివరించారు. - మిగతా3లో

# జపాన్, భారత్ కలిస్తే అద్భుతాలే

భారతదేశం వేగంగా అభివృద్ధి చెందుతోందని, ప్రపంచ దేశాలు కేవలం మన వృద్ధిని గమనించడమే కాకుండా మనపై గట్టి నమ్మకంతో ఉన్నాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. త్వరలోనే భారత్ ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించబోతోందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. జపాన్ పర్యటనలో ఉన్న మోదీ... టోక్యోలో జరిగిన ఇండియా–జపాన్ ఎకనామిక్ ఫోరంలో ప్రసంగించారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ... "ప్రస్తుతం భారతదేశంలో రాజకీయ స్థిరత్వం, ఆర్థిక స్థిరత్వం, పారదర్శక విధానాలు ఉన్నాయి. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థ మనదే" అని స్పష్టం చేశారు. దేశంలో పెట్టుబడులు కేవలం పెరగడమే కాకుండా, అవి రెట్టింపు అవుతున్నాయని ఆయన వివరించారు. భారత్, జపాన్ మధ్య భాగస్వామ్యం కేవలం వ్యూహాత్మకమే కాదని, అదొక స్మార్ట్ బంధమని ప్రధాని అభివర్ణించారు. ఈ రెండు దేశాల కలయిక ఆసియా శతాబ్దంలో స్థిరత్వం, వృద్ధి, శ్రేయస్సును నిర్దేశిస్తుందని ఆయన అన్నారు. సాంకేతిక రంగంలో భారత్, జపాన్ కలిసి పనిచేసే అవకాశాలపై మోదీ ప్రత్యేకంగా ప్రస్తావించారు. "ఏఐ, సెమీకండక్టర్లు, క్వాంటం కంప్యూటింగ్, బయోటెక్, అంతరిక్ష రంగాల్లో భారత్ ఎంతో ధైర్యమైన, ప్రతిష్టాత్మకమైన కార్యక్రమాలు చేపట్టింది. జపాన్ సాంకేతికత, భారత ప్రతిభావంతుల మేధస్సు కలిస్తే ఈ శతాబ్దపు సాంకేతిక విప్లవానికి నాయకత్వం వహించవచ్చు" అని మోదీ తెలిపారు. ఈ



రెండు దేశాల ఉమ్మడి ప్రయోజనాలు ఉమ్మడి శ్రేయస్సుగా మారాయని, జపాన్ వ్యాపారాలకు భారత్ ఒక మంచి వేదిక అని ఆయన పేర్కొన్నారు.

**చైనాతో బంధంపై ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు..**
**ఆ మూడే ఆధారం!**

భారత్, పొరుగు దేశమైన చైనాతో ద్వైపాక్షిక సంబంధాలను మరింత ముందుకు తీసుకెళ్లడానికి సిద్ధంగా ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. పరస్పర గౌరవం, పరస్పర ప్రయోజనాలు, పరస్పర సున్నితత్వం అనే మూడు కీలక సూత్రాల ఆధారంగా వ్యూహాత్మక, దీర్ఘకాలిక దృష్టితో ఈ బంధాన్ని బలోపేతం చేయడానికి భారత్ సిద్ధంగా ఉందని ఆయన అన్నారు. ప్రస్తుతం రెండు రోజుల జపాన్ పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ, శుక్రవారం ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ ముఖ్యమైన వ్యాఖ్యలు చేశారు. చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ ఆహ్వానం మేరకు తాను జపాన్ నుంచి నేరుగా చైనాలోని టియాంజిన్ నగరానికి వెళ్లనున్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. అక్కడ జరగనున్న షాంఘై సహకార సంస్థ (ఎస్సీఓ) శిఖరాగ్ర సదస్సులో పాల్గొననున్నట్లు ఆయన వెల్లడించారు. గత ఏడాది కజన్‌లో అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో భేటీ అయినప్పటి నుంచి ఇరు దేశాల మధ్య సంబంధాలలో సానుకూల పురోగతి కనిపిస్తోందని మోదీ గుర్తు చేశారు. "భూమిపై అతిపెద్ద దేశాలు, పొరుగున ఉన్న భారత్–చైనాల మధ్య స్థిరమైన, స్నేహపూర్వక సంబంధాలు కొనసాగితే, అది కేవలం ప్రాంతీయంగానే కాకుండా ప్రపంచ శాంతి, శ్రేయస్సుకు కూడా ఎంతో మేలు చేస్తుంది," అని ప్రధాని అభిప్రాయపడ్డారు. బహుళ ధ్రువ ఆసియా, బహుళ ధ్రువ ప్రపంచం ఏర్పడటానికి ఇది చాలా కీలకమని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుత ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో నెలకొన్న అస్థిరతను ప్రస్తావిస్తూ, ఆర్థికంగా బలమైన దేశాలైన భారత్–చైనా కలిసి పనిచేయడం ఎంతో అవసరమని మోదీ నొక్కిచెప్పారు. ప్రపంచ ఆర్థిక క్రమానికి స్థిరత్వం తీసుకురావడంలో ఇరు దేశాల భాగస్వామ్యం కీలక పాత్ర పోషిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కొద్ది రోజుల క్రితం చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ భారత పర్యటనకు రావడం, ఇప్పుడు ప్రధాని మోదీ చైనాకు వెళ్తుండటం ప్రాధాన్యత సంతరించుకుంది.

# భక్తిశ్రద్ధలతో వినాయక చవితి వేడుకలు







**వాకాడు స్వర్ణసాగరం**

మండలం కేంద్రంలోని ఎన్‌జేఆర్ కాలనీలో వినా యక చవితి వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శుక్రవారం మూడవ రోజులో భాగంగా ఆర్టీసీ ఉద్యోగి పంట్రంగం మునస్వామి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్వర్ణ సాగరం ఫౌండేషన్ చైర్మన్ దామా విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో కాలనీ వాసులకు క్రీడా పోటీలు నిర్వహించి బహుమతుల ప్రధానం చేశారు. ఈ బహుమతులకు షేక్ సిరాజ్, మామిడిపూడి కస్తూరయ్య, రెవిన్యూ ఇన్స్పెక్టర్ అఖిల్‌లు దాతృత్వం వహించారు. మహిళలు, చిన్నారులు, యువకులు ఈ క్రీడాపోటీల్లో పాల్గొని ఉత్సాహాన్ని కనబరిచారు. అనంతరం వివిధ వేషధారణలతో గణనాథుని ముందు చేసిన నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమ నిర్వహణ కమిటీ సభ్యులు భక్తిశ్రద్ధలతో, పర్యవేక్షణలో కీలక పాత్ర వహిస్తూ వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు.

# అమెరికాలో మాదిరిగా 'సరిహద్దు గోడ' కావాలా?

ఇంటర్నెట్ డెస్క్: దేశంలో అక్రమ వలసదారులను అడ్డుకునేందుకు అమెరికాలో మాదిరిగా సరిహద్దు గోడ కట్టాలనుకుంటున్నారా? అని కేంద్ర ప్రభుత్వాన్ని సుప్రీం కోర్టు ప్రశ్నించింది. జాతీయ భద్రత, దేశ సమగ్రతకు సంబంధించిన అంశాలు ఇమిడి ఉన్నప్పటికీ.. భారతీయులు పొరుగు దేశాలతో భాషా, సాంస్కృతిక వారసత్వాన్ని పంచుకుంటున్నారన్నారని పేర్కొంది. సరిహద్దుల ద్వారా వేరుగా ఉన్నా.. ఒకే భాష మాట్లాడుతున్న విషయాన్ని గుర్తుంచుకోవాలని అభిప్రాయపడింది. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వ వైఖరి ఏంటనే విషయాన్ని తెలియజేయాలన్నది. వలసదారులను అక్రమంగా నిర్బంధించి పంపించి వేస్తున్నారన్న ఆరోపణలపై దాఖలైన పిటిషన్‌ను జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్యా బాగ్చీ, జస్టిస్ విపుల్ మనుభాయ్ పంచోలీల ధర్మాసనం విచారించింది. ఈ సందర్భంగా బెంగాలీ మాట్లాడే వారిని తీసుకెళ్లి బలవంతంగా బంగ్లాదేశ్‌కు పంపిస్తున్నారని పిటిషన్ తరఫు న్యాయవాది ప్రశాంత్ భూషణ్ ఆరోపించారు. జాతీయత నిర్ధరణ అయ్యే వరకూ పంపించకుండా వలసదారులకు ఉపశమనం కలిగించాలని కోరారు. కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపిస్తూ.. బెంగాలీ మాట్లాడే వలసదారులను బంగ్లాదేశ్ పౌరులుగా అనుమానిస్తూ నిర్బంధిస్తున్నారని ఆరోపిస్తూ పశ్చిమ బెంగాల్ వెల్ఫేర్ బోర్డు దాఖలు చేసిన పిటిషన్‌పై అభ్యంతరం వ్యక్తం చేశారు. బాధిత పార్టీలు ఎవరూ కోర్టు ముందు హాజరు కాలేదన్నారు. దీనికి ధర్మాసనం స్పందిస్తూ.. వనరుల కొరత కారణంగా వాళ్లు న్యాయస్థానానికి రాకపోయి ఉండవచ్చని అభిప్రాయపడింది. న్యాయవాది ప్రశాంత్ భూషణ్‌ను ఉద్దేశిస్తూ మాట్లాడిన మెహతా.. అమెరికా వ్యక్తులకు సాయం చేయడంతోపాటు కోర్టును ఆశ్రయించడంలో వారికి ఇటువంటి ప్రజాస్ఫూర్తి కలిగిన వ్యక్తులు తప్పకుండా సాయం చేయాలని అన్నారు. ఇందుకు జస్టిస్ బాగ్చీ స్పందిస్తూ.. భారత్‌లోకి అక్రమ వలసదారులు ప్రవేశించకుండా అడ్డుకోవాలంటే అమెరికాలో మాదిరిగా సరిహద్దు గోడ కట్టాలనుకుంటున్నారా? అని సొలిసిటర్ జనరల్‌ను ప్రశ్నించారు. దీనికి మెహతా బదులిస్తూ.. అటువంటిదేమీ లేదన్నారు. అయితే, పిటిషనర్ ఆరోపిస్తున్నప్పటికీ.. వీటికి సంబంధించి కచ్చితమైన ఫిర్యాదులేమీ లేవని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. జాతీయ భద్రత, దేశ సమగ్రతకు సంబంధించిన అంశాలు ఇందులో ఇమిడి ఉన్నప్పటికీ.. బెంగాలీ, పంజాబీ భాషలు మాట్లాడే భారతీయులు పొరుగుదేశాలతో భాషా, సాంస్కృతిక వారసత్వాన్ని పంచుకుంటున్నారని, సరిహద్దుల ద్వారా వేరుగా ఉన్నా, ఒకే భాష మాట్లాడుతున్న విషయాన్ని గుర్తుంచుకోవాలని చెప్పింది. ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం తన వైఖరిని స్పష్టం చేయడంతోపాటు, వీరిని వెనక్కి పంపించేందుకు అనుసరిస్తున్న ప్రామాణిక నిర్వహణ విధానాలు ఏంటనే విషయాన్ని తెలియజేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ కేసులో గుజరాత్ ప్రభుత్వాన్ని కూడా పార్టీగా చేర్చుతున్నట్లు సుప్రీం ధర్మాసనం వెల్లడించింది.

## రాహుల్ సభపై దుమారం

**న్యూఢిల్లీ**



కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పాల్గొన్న బిహార్ దర్భంగా ఓటర్ అధికార్ యాత్ర సభ వేదికపై నుంచి ప్రధాని మోదీ తల్లిని కొందరు దూషించడంపై కలకలం రేగుతోంది. మోదీ మాతృమూర్తిని హిందీలో దుర్భాషలాడిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఘటన నేపథ్యంలో రాహుల్‌పై బిహార్ బీజేపీ నేత కృష్ణ సింగ్ ఫిర్యాదుతో పట్నాలో కేసు నమోదు చేశారు. బీజేపీ దర్భంగా జిల్లా అధ్యక్షుడు ఆదిత్య నారాయణ్ ఇచ్చిన మరో ఫిర్యాదుతో పోలీసులు దర్భంగాలోని సింఘ్వారా ప్రాంతానికి చెందిన మహ్మద్ రిజ్వీ అనే 20 ఏళ్ల యువకుడిని అరెస్ట్ చేశారు. వేదికపైనుంచి మోదీ తల్లిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిలో రిజ్వీ కూడా ఉన్నారని బీజేపీ నేతలు కేసు పెట్టారు. మోదీ తల్లిపై అనుచిత వ్యాఖ్యల నేపథ్యంలో పాట్నాలో బీజేపీ–కాంగ్రెస్ కార్యకర్తల మధ్య ఘర్షణ జరిగింది. కాంగ్రెస్ కార్యకర్తలు రాళ్లు విసరగా, బీజేపీ కార్యకర్తలు పార్టీ జెండా కర్రలు విసిరారు. దీంతో సదాఖత్ ఆశ్రమ ప్రాంతంలో తీవ్ర ఉద్రిక్తత ఏర్పడింది. మోదీ తల్లిపై దూషణ నేపథ్యంలో రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా డిమాండ్ చేశారు. రాహుల్ నేతృత్వంలో కాంగ్రెస్ రాజకీయాలు అట్టడుగు స్థాయికి పడిపోయాయని షా వ్యాఖ్యానించారు. మోదీ తల్లి పేదరికంలో నుంచి వచ్చినా విలువలు నేర్పారని, అందువల్లే మోదీ ప్రధాని స్థాయికి చేరుకున్నారని షా చెప్పారు. ఒక పేద తల్లి కుమారుడు 11 ఏళ్లుగా ప్రధాని పీఠంపై ఉండటాన్ని కాంగ్రెస్ జీర్ణం చేసుకోలేకపోతోందన్నారు. మోదీ తల్లిని దూషిస్తూ కాంగ్రెస్ కార్యకర్తలు ఉపయోగించిన భాష అసభ్యకరంగా ఉందని బిహార్ సీఎం నితీశ్ ఖండించారు. కాగా, ఓటర్ అధికార్ యాత్ర నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకే బీజేపీ కుట్రలకు పాల్పడుతోందని జైరాం రమేశ్ అన్నారు.

## 1991 లోక్‌సభ ఎన్నికల్లో నన్ను మోసపూరితంగా ఓడించారు

**బెంగళూరు**

కొప్పళ లోక్‌సభ స్థానం నుంచి 1991లో తాను జనతా దళ్ అభ్యర్థిగా పోటీ చేసినప్పుడు తనను మోసపూరితంగా ఓడించారని కర్ణాటక సీఎం సిద్దరామయ్య వ్యాఖ్యానించారు. ఆ ఎన్నికల్లో తనపై కాంగ్రెస్ అభ్యర్థి బసవరాజ్ పాటిల్ అన్వరి గెలిచారని, 11,200 కంటే తక్కువ ఓట్ల మెజార్టీతో విజయం సాధించారని తెలిపారు. అయితే కౌంటింగ్‌లో 22,243 ఓట్లను ఎన్నికల అధికారులు తిరస్కరించారని, అదే తన ఓటమికి కారణమని, ఆ ఓట్లను లెక్కించి ఉంటే తాను గెలిచేవాడినని వివరించారు. మాజీ అడ్వకేట్ జనరల్ ప్రొఫెసర్ రవివర్మ కుమార్ న్యాయవాద వృత్తిని చేపట్టి 50 ఏళ్లు గడిచిన సందర్భంగా విధానసౌధలో గురువారం రాత్రి ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో సిద్దరామయ్య నాటి ఎన్నికల గురించి ప్రస్తావించారు. ఆ సమయంలో రవివర్మ తనకు సాయం చేశారని గుర్తుచేసుకున్నారు. అయితే, ఓట్ల చౌర్యంపై రాహుల్ గాంధీ పోరాటం చేస్తున్న తరుణంలోనే సిద్దరామయ్య..అప్పట్లో కాంగ్రెస్ అభ్యర్థి బసవరాజ్‌పాటిల్ తనపై మోసపూరితంగా గెలిచారని చెప్పడం చర్చనీయాంశమైంది. కాంగ్రెస్ మోసం చేసి గెలిచినట్లు సిద్దరామయ్యే స్వయంగా ప్రకటించారని బీజేపీ విమర్శించింది.

## గంగమ్మ చెంతకు గణనాథుడు

### మూడవరోజు తీరంలో 125 విగ్రహాల నిమజ్జనం

### పటిష్టంగా పోలీస్ బందోబస్తు



**వాకాడు స్వర్ణసాగరం**

మండలంలోని పలు గ్రామాల్లో వినాయకుడి నిమజ్జనం శుక్రవారం వైభవంగా నిర్వహించారు. మూడు రోజులపాటు పూజలు అందుకున్న విగ్రహాలను భక్తులు నిమర్జనానికి తరలించారు. ముందుగా గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వీధుల్లో మేళతారాలు డప్పు శబ్దాల మధ్య వినాయకుడిని ఊరేగించారు. విగ్రహాల ముందు చిన్న పిల్లలు యువకులు సంతోషాలతో నృత్యాలు చేశారు. వాకాడు మండల పరిధిలోని తూపిలిపాలెం, లైట్‌హౌస్, శ్రీనివాస సత్రం సముద్ర తీరంలో నిమజ్జనం చేసేందుకు 125 విగ్రహాలు వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చినట్లు పోలీసులు అధికారిక లెక్కల ప్రకారం వెల్లడించారు. భక్తులకు ఎలాంటి ప్రమాదకర సంఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీసులు 110 మంది సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. గణనాధుల నిమజ్జనానికి సౌకర్యంగా క్రేన్ కూడా ఏర్పాటు చేశారు. వాకాడు ఎస్సై నాగబాబు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ సిబ్బందిని అప్రమత్తం చేస్తున్నారు. వీళ్ళతో పాటు రెవిన్యూ, మెరైన్, మండల పరిషత్ అధికారులు కూడా సముద్ర తీరాల వద్ద భక్తుల సౌకర్యార్థం విధులు నిర్వహిస్తున్నారు.

## మాజీ మంత్రి కాకాణిని కలిసిన కొడవలూరు



**స్వర్ణసాగరం, నెల్లూరు:**

మాజీమంత్రి వైఎస్ఆర్సిపి నాయకులు కాకాణి గోవర్ధన్ రెడ్డిని శుక్రవారం తిరుపతి జిల్లా వైఎస్ఆర్సిపి అధికార ప్రతినిధి కొడవలూరు భక్తవత్సల రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. కాకాణిని కొడవలూరు శాలువాతో సత్కరించారు, అనంతరం రాష్ట్రంలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితులపై కాకాణితో కొడవలూరు చర్చించారు. కాకాణిని కలిసిన వారిలో యరగాటపల్లి మధుసూదన్‌రెడ్డి, దువ్వూరు రమణారెడ్డి తదితరులు వున్నారు.

# మెగా ప్రోత్సాహం

-మొదటిపేజీ తరువాయి

త్వరలో ఫ్రూట్ కేపిటల్ ఆఫ్ ఇండియాగా రాష్ట్రం అవతరించబోతుందన్నారు. అలాగే 2.26 లక్షల హెక్టార్లలో ఆక్వా సాగు చేస్తున్న రాష్ట్రం.. దేశానికి ఆక్వా హబ్‌గా మారనుందని తెలిపారు. రాష్ట్రంలో తొమ్మిది సమగ్ర ఆహార పార్కులు, 17 లక్షల టన్నుల సామర్థ్యం ఉన్న కోల్డ్ స్టోరేజీలు, 33 లక్షల టన్నుల సరుకు నిల్వచేసేందుకు గోదాములు ఉన్నాయన్నారు. ఫుడ్, బెవరేజ్ యూనిట్లను ఏర్పాటు చేసేందుకు వీలుగా 175నియోజకవర్గాల్లో పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. చిత్తూరు, గుంటూరు, కోస్తాంధ్ర, విశాఖ జిల్లాల్లో పండ్లు, మసాలా దినుసులు, ఆక్వా, కోకో, కాఫీ క్లస్టర్లు ఉన్నాయన్నారు.

**ఇదే సరైన సమయం**

గత ఏడాది రాష్ట్రానికి ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో రూ.10 వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయన్నారు. ప్రజల ఆహారపు అలవాట్లు, మారుతున్న జీవనశైలితో ఫుడ్‌ప్రాసెసింగ్ రంగంలో అపార అవకాశాలు ఉంటున్నాయని తెలిపారు. పెట్టుబడులకు ఇదే సరైన సమయమని పారిశ్రామికవేత్తలకు పిలుపునిచ్చారు. ఈ రంగంలో పెట్టుబడులు పెట్టే చిన్న, సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమల(ఎంఎస్ఎంఈ)ను కూడా ప్రోత్సహించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకారం అందిస్తున్నాయన్నారు. 'ఒక కుటుంబం–ఒక పారిశ్రామిక వేత్త' కార్యక్రమాన్ని పెట్టుబడిదారులు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

**ఏపీ అతిపెద్ద ఎగుమతి దారు!**

ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ కార్యదర్శి చిరంజీవి చౌదరి మాట్లాడుతూ.. పండ్లు, ఆక్వా రంగాల్లో ఏపీ అతిపెద్ద ఎగుమతిదారుగా ఉందన్నారు. దేశ ఎగుమతుల్లోనూ రాష్ట్రం కీలకపాత్ర పోషిస్తోందని తెలిపారు. ఉద్యాన, ఆక్వా, ఫుడ్‌ప్రాసెసింగ్, బెవరేజెస్ రంగాల్లో అపార అవకాశాలు ఉన్నాయన్నారు. పెట్టుబడిదారులకు అనుమతులను కూడా వేగంగా ఇస్తామని హామీ ఇచ్చారు. భారత వాణిజ్య ప్రోత్సాహక మండలి చైర్మన్ మోహిత్ సింగ్లా మాట్లాడుతూ.. అమరావతిలో టీపీసీఐ కార్యాలయాన్ని త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. ఇండియా ఫుడ్ మాన్యుఫ్యాక్చరింగ్ సదస్సులో ఏపీలో ఆహార ఉత్పత్తుల తయారీ, ప్రాసెసింగ్ చేసిన ఆక్వా ఉత్పత్తుల ఎగుమతులు, తదితర అంశాలపై పారిశ్రామికవేత్తలు, నిపుణులు, పరిశోధకుల మధ్య విస్తృత చర్చ జరిగింది. నష్టాల నివారణ, స్మార్ట్ కోల్డ్ చైన్, లాజిస్టిక్స్ సదుపాయాలు, డెయిరీ, పౌల్ట్రీ, మాంసం ప్రాసెసింగ్ వంటి అంశాలపైనా చర్చించారు.

**'గ్రిఫిన్ నెట్‌వర్క్' సదస్సుకు సీఎం**

ప్రముఖ ఐటీ కంపెనీల సీఈవోలు సభ్యులుగా ఉన్న 'గ్రిఫిన్ నెట్‌వర్క్' సదస్సు శుక్రవారం విశాఖలోని రాడిసన్ బ్లూ హొటల్‌లో జరిగింది. ఈ సదస్సులో సీఎం చంద్రబాబు, విశాఖ ఎంపీ ఎం. శ్రీభరత్, కలెక్టర్ హరేంధిరప్రసాద్ పాల్గొన్నారు. సదస్సుకు సుమారు 25 మందికిపైగా ప్రతినిధులు హాజరయ్యారు. స్టార్టప్‌లలో పెట్టుబడులు పెట్టేందుకు ప్రముఖ కంపెనీల సీఈవోలతో ఈ సదస్సు నిర్వహించారు.

# పార్టీని నిలబెట్టేందుకే సినిమాలు చేస్తున్నా

-మొదటిపేజీ తరువాయి

ఒక పార్టీ ప్రారంభానికి రాష్ట్రం నలుమూలల నుంచి 20 లక్షలమంది వరకు వచ్చారని, అయితే తర్వాత ఆ బలం ఎందుకు వీగిపోయింది? అనే వేదన నుంచి తనలో కొత్త రాజకీయ ఆలోచన మొదలైందని, బలమైన సిద్ధాంతం, భావజాలం మాత్రమే రాజకీయ పార్టీని ముందుకు నడిపిస్తాయని అర్థమైందని పేర్కొన్నారు.



**అది నా బలం**

'సినిమా మాధ్యమం నా బలం. కోట్లమంది అభిమానులను సంపాదించి పెట్టిన రంగమది. సినిమాల్లో నటించకపోతే రాజకీయంగా ఈ స్థాయికి రావడానికి నాకు కనీసం 30–40 ఏళ్లు పట్టేది. రాజకీయ పోరాటం మొదలుపెట్టినప్పుడు సినిమాలు మానేద్దామని అనుకున్నా. అయితే పార్టీని నిలబెట్టేందుకు సినిమాలు తప్పనిసరై చేస్తున్నా. సినిమా బలాన్ని మెల్లగా జనసేన రాజకీయ వ్యవస్థీకృత సైన్యంగా తయారు చేయాలి. ఇప్పుడు మన పార్టీలోని నిబద్ధతగల నాయకులు 1000 నుంచి 10,000 మందిని కదిలించే శక్తిని సంపాదించారు' అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

**నెలలో పది రోజులు క్యాడర్ కోసం**

'2026 మార్చి 14న జరగబోయే పార్టీ ఆవిర్భావ సభ పూర్తి సంస్థాగత బలంతో చేయాలన్నదే నా లక్ష్యం. దానికి అనుగుణంగా అక్టోబరు నుంచి పార్టీకి నెలలో 10 రోజుల సమయం కేటాయిస్తాను' అని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. 'శాంతి వచనాలు చెప్పేచోట శాంతి వచనాలు చెప్పాలి. పోరాటాలు చేయాల్సినచోట పోరాటం చేయాలి. ఎదిరించేవాడు లేకపోతే గూండాలు, రౌడీలు రాజ్యమేలుతారు. సోషల్ మీడియాలో ఇష్టానుసారం బూతులు తిడతారు. మనల్ని తిట్టినవాడు ఖండాలు దాటి ఉన్నా మెడ పట్టుకుని లాక్కొస్తామనే భయం పుట్టాలి' అని పేర్కొన్నారు.

**సత్తా ఉంటేనే గౌరవం**

'వైకాపా ప్రభుత్వం నన్ను ఎంతో ఇబ్బంది పెట్టింది. భాజపా పెద్దలతో ఉన్న స్నేహాన్ని ఉపయోగించుకుని నేను ఒక్క ఫోన్ కాల్ చేయించవచ్చు. కానీ, నేను అలా చేయలేదు. ఎందుకంటే నా పొగరు అడ్డమొస్తుంది కనుక. ఇది నా ఇంటి సమస్య.. నేనే తేల్చుకోవాలి అనుకున్నాను. ఎన్నో పోరాటాలు చేశారు కనుకనే మోదీ ప్రధానమంత్రి స్థాయికి ఎదిగారు. మనం పోరాటాలు చేసి వెళ్తేనే వాళ్లు గౌరవం ఇస్తారు. అంతేతప్ప పార్టీల మధ్య ఉన్న స్నేహాన్ని వాడుకుని ఎదగడం నాయకత్వం అనిపించుకోదు' అని వివరించారు.

**ప్రతి అడుగులో తోడున్నది మీరే..**

ఎన్నో వేదనలు, అవమానాలను జయించి ముందుకు నడిచాను. ఈ ప్రయాణంలో ప్రతి అడుగునా తోడున్నది జనసైనికులు, వీర మహిళలే. కూటమి ప్రభుత్వం రాగానే నేను పార్టీని వదిలేశానని, కార్యకర్తలను పట్టించుకోవడం లేదనే మాటలు ప్రచారంలోకి వచ్చాయి. కానీ పార్టీని వదిలేయలేదని, పాలనపై పట్టు పెంచుకున్నానని మీరంతా గుర్తుపెట్టుకోవాలి' అని పవన్ పేర్కొన్నారు.

**నేడు విశాఖలో బహిరంగ సభ**

శనివారం సాయంత్రం విశాఖలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో జనసేన బహిరంగ సభ జరగనుంది.

# తన నియోజకవర్గానికి వెళ్లకుండా ఓ వ్యక్తిని ఎలా అడ్డుకుంటారు..?

అమరావతి

అధికార దుర్వినియోగం, కక్షపూరిత రాజకీయాలే లక్ష్యంగా సాగుతున్న టీడీపీ కూటమి సర్కారుకు సుప్రీంకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి అడుగులకు మడుగులొత్తుతూ.. వైఎస్సార్‌సీపీ మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని ఊర్లోకి అడుగుపెట్టకుండా అడ్డుకుంటున్న పోలీసులకు దిమ్మతిరిగే షాక్‌నిచ్చింది. తాడిపత్రిలోని తన ఇంటికి వచ్చేందుకు కేతిరెడ్డి పెద్దారెడ్డికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. "ఓ వ్యక్తిని తన నియోజకవర్గానికి వెళ్లకుండా ఎలా అడ్డుకుంటారు..?" అని పోలీసులను ఘాటుగా ప్రశ్నించింది. సింగిల్ జడ్జి ఇచ్చిన ఆదేశాల మేరకు పెద్దారెడ్డికి తగిన భద్రత కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఆ ఖర్చును భరించాలని పెద్దారెడ్డికి సూచించింది. పెద్దారెడ్డి తాడిపత్రిలోని తన ఇంటికి వచ్చి ఉండేందుకు వీలుగా తగిన భద్రతా ఏర్పాట్లు చేయాలని పోలీసులను ఆదేశిస్తూ సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వుల అమలును నిలిపేస్తూ ధర్మాసనం ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను సుప్రీంకోర్టు తాత్కాలికంగా పక్కన పెట్టింది. సింగిల్ జడ్జి ఉత్తర్వులపై పోలీసులు దాఖలు చేసిన అప్పీల్‌ను తేల్చాలని ధర్మాసనానికి స్పష్టం చేసింది. ఈ మేరకు సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది.

**ధర్మాసనం ఉత్తర్వులపై సుప్రీంను ఆశ్రయించిన పెద్దారెడ్డి...**

తన నియోజకవర్గమైన తాడిపత్రిలోకి వెళ్లేందుకు, అలాగే తన ఇంటిలో ఉండేందుకు పోలీసులు అనుమతించకపోవడాన్ని సవాల్ చేస్తూ కేతిరెడ్డి పెద్దారెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ వ్యాజ్యంపై విచారణ జరిపిన సింగిల్ జడ్జి జస్టిస్ నూనెపల్లి హరినాథ్.. తాడిపత్రిలోని ఇంటికి వెళ్లి నివసించే నిమిత్తం పెద్దారెడ్డికి తగిన భద్రత కల్పించాలని పోలీసులను ఆదేశించారు. అయితే వీటిని పోలీసులు బేఖాతరు చేయడంతో కోర్టు ధిక్కార పిటిషన్‌ను పెద్దారెడ్డి దాఖలు చేశారు. ఈ వ్యాజ్యంపై విచారణ జరిపిన జస్టిస్ హరినాథ్... తాడిపత్రిలోని ఇంటికి వెళ్లి ఉండేందుకు వీలుగా పెద్దారెడ్డికి తగిన భద్రత కల్పించాలని పోలీసులను ఆదేశించారు. దీన్ని సవాలు చేస్తూ పోలీసులు ధర్మాసనం ముందు అప్పీల్ దాఖలు చేశారు. ఈ అప్పీల్‌పై విచారణ జరిపిన ధర్మాసనం పెద్దారెడ్డికి భద్రత కల్పించాలంటూ సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వుల అమలును నిలిపేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో హైకోర్టు ధర్మాసనం ఇచ్చిన ఆదేశాలను సవాలు చేస్తూ కేతిరెడ్డి పెద్దారెడ్డి సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ (ఎస్ఎల్‌పీ) దాఖలు చేశారు. ఈ వ్యాజ్యంపై శుక్రవారం జస్టిస్ విక్రమ్‌నాథ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ జరిపింది.

**పోలీసులు పదే పదే అడ్డుకున్నారు**

పెద్దారెడ్డి తరఫున సీనియర్ న్యాయవాదులు సిద్దార్థ దవే, పొన్నవోలు సుధాకర్‌రెడ్డి, న్యాయవాది అల్లంకి రమేష్ వాదనలు వినిపించారు. ఈ కేసు ఓ పౌరుడి ప్రాథమిక హక్కులతో ముడిపడి ఉన్న వ్యవహారమని నివేదించారు. పిటిషనర్‌ను తన సొంత నియోజకవర్గానికి, సొంత ఇంటికి రాకుండా పోలీసులు పదే పదే అడ్డుకుంటున్నారని, ఇది రాజ్యాంగం ప్రసాదించిన హక్కులను ఉల్లంఘించడమే అవుతుందన్నారు. పిటిషనర్ మాజీ ఎమ్మెల్యే అని, ఆయన్నే పోలీసులు అడ్డుకుంటున్నారంటే రాష్ట్రంలో పరిస్థితులు ఎలా ఉన్నాయో అర్థం చేసుకోవాలని సుప్రీంకోర్టును అభ్యర్థించారు. ఓ వ్యక్తి తనకు నచ్చిన విధంగా, స్వేచ్ఛగా సంచరించే హక్కును రాజ్యాంగం ఇచ్చిందన్నారు. పెద్దారెడ్డి తన ఇంటికి వస్తే శాంతి భద్రతల సమస్య తలెత్తుతుందని చెబుతున్నారని, వాస్తవానికి వాటి పరిరక్షణ బాధ్యత పోలీసులదేనన్నారు.

**భద్రత ఖర్చును భరించేందుకు సిద్ధం**

పెద్దారెడ్డికి భద్రత కల్పించాలంటూ సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను సైతం పోలీసులు అమలు చేయలేదని పెద్దారెడ్డి తరఫు న్యాయవాదులు తెలిపారు. దీంతో పోలీసులపై పిటిషనర్ కోర్టు ధిక్కార పిటిషన్ దాఖలు చేయాల్సి వచ్చిందన్నారు. ఆ ధిక్కార పిటిషన్‌లో సైతం సింగిల్ జడ్జి పిటిషనర్ పెద్దారెడ్డికి భద్రత కల్పించాలంటూ ఆదేశాలు ఇచ్చారన్నారు. పోలీసులు ఈ ఉత్తర్వులు మొత్తాన్ని సవాలు చేయకుండా, కొంత భాగాన్నే ఎంపిక చేసుకుని అప్పీల్ దాఖలు చేశారని దవే, సుధాకర్‌రెడ్డి ధర్మాసనం దృష్టికి తెచ్చారు. ఆ అప్పీల్‌కు ఎలాంటి విచారణార్హత లేదన్నారు. తన భద్రతకయ్యే ఖర్చును భరించేందుకు పెద్దారెడ్డి సిద్ధంగా ఉన్నారని ధర్మాసనానికి దవే తెలిపారు. తాడిపత్రిలోని ఇంటికి వచ్చేందుకు పెద్దారెడ్డికి అనుమతినివ్వాలని కోర్టును కోరారు. సొంత భద్రత లేకుంటే అందుకయ్యే వ్యయాన్ని ఆయనే భరించాల్సి ఉంటుందని ధర్మాసనం పేర్కొంది. అయినా ప్రభుత్వం పెద్దారెడ్డికి భద్రత కల్పిస్తుందనుకోవడం లేదని దవే నివేదించారు. అధికార పార్టీ పెద్దఎత్తున అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందన్నారు. వాదనలు విన్న ధర్మాసనం, కోర్టు ధిక్కార వ్యాజ్యంలో సింగిల్ జడ్జి ఆదేశాల మేరకు పెద్దారెడ్డికి భద్రత కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఇందుకయ్యే వ్యయాన్ని భరించాలని పెద్దారెడ్డికి సూచించింది.

**ఏపీలో దారుణ పరిస్థితులు...!**

' ఓ పౌరుడికి రాజ్యాంగం ప్రసాదించిన హక్కులను పోలీసులు కాలరాస్తున్నారు

' పెద్దారెడ్డిని సొంత నియోజకవర్గానికి, ఇంటికి రాకుండా పదే పదే అడ్డుకుంటున్నారు

' న్యాయస్థానం ఆదేశాలను సైతం పోలీసులు అమలు చేయలేదు..

' మాజీ ఎమ్మెల్యేనే అడ్డుకుంటున్నారంటే ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితులు ఎలా ఉన్నాయో ఊహించండి..

' అధికార పార్టీ పెద్ద ఎత్తున అధికార దుర్వినియోగానికి పాల్పడుతోంది

' సుప్రీంకోర్టుకు నివేదించిన సీనియర్ న్యాయవాదులు సిద్ధార్థ దవే, పొన్నవోలు

## సదస్సులు, ట్యాబ్‌ల కొనుగోలులో అక్రమాలు

-మొదటిపేజీ తరువాయి

టెక్నాలజీస్ అనే సంస్థకు కాంట్రాక్ట్ ఇచ్చారు. ట్యాబ్‌ల కొనుగోలులోనూ అవినీతి జరిగింది. నిందితుడిని కస్టడీలోకి తీసుకుని విచారిస్తే మరిన్ని విషయాలు వెలుగులోకి వస్తాయి' అని తెలిపారు. ఎక్కడా అవినీతి జరగలేదని, నిబంధనల ప్రకారమే నిధులు మంజూరుచేశారని సంజయ్ తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం.. వచ్చే నెల 1న తీర్పు వెల్లడించనున్నట్లు తెలిపింది. ఆరోగ్య కారణాల దృష్ట్యా మధ్యంతర బెయిల్ మంజూరు చేయాలని సంజయ్ దాఖలు చేసిన పిటిషన్‌ను కూడా సెప్టెంబరు 1కి వాయిదా వేశారు.

## టీడీపీ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి హత్యకు రౌడీషీటర్ల కుట్ర?

-మొదటిపేజీ తరువాయి

ఎమ్మెల్యేను లేపేస్తే డబ్బే డబ్బు.." అంటూ ఓ రౌడీషీటర్ చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. గత నెలలో నెల్లూరులోని ఓ హొటల్‌లో రౌడీషీటర్లు మద్యం తాగుతూ మాట్లాడుకుంటున్న వీడియో తాజాగా వెలుగులోకి వచ్చింది. ఈ వీడియోలో రౌడీషీటర్ అవిలేలి శ్రీకాంత్ ప్రధాన అనుచరుడైన మరో రౌడీషీటర్ జగదీశ్ ఉండటం మరింత చర్చనీయాంశంగా మారింది. ఈ వీడియో సారాంశం ప్రకారం.. రౌడీషీటర్ జగదీశ్‌తోపాటు పలు కేసుల్లో నిందితులుగా ఉన్న జకీర్, మహేశ్, వినీత్, రాజశేఖర్‌రెడ్డిలు ఓ హొటల్ రూంలో మద్యం తాగుతూ మాట్లాడుకుంటున్నారు. మహేశ్ అనే వ్యక్తి.. "డబ్బు పెద్ద సమస్యా..?" అని మాట్లాడగా, వెంటనే పక్కనే ఉన్న మరో వ్యక్తి.. "రూరల్ ఎమ్మెల్యేను లేపేస్తే డబ్బే డబ్బు.." అంటూ వ్యాఖ్యానించాడు. వెంటనే మహేశ్.. 'చంపేస్తాం్రా..' అని సమాధానమిచ్చాడు. 30 సెకన్ల నిడివి ఉన్న ఈ వీడియో రాజకీయ వర్గాల్లో తీవ్ర కలకలం రేపుతోంది. ఎమ్మెల్యే కోటంరెడ్డి హత్యకు రౌడీషీటర్లు కుట్ర పన్నారన్న ప్రచారం జరుగుతోంది. ఈ వ్యవహారం రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఈ వీడియో ముందుగా పోలీసుల దృష్టికి రాగా.. వెంటనే స్పందించిన అధికారులు విచారణ చేపట్టారు. ఎస్పీ కృష్ణకాంత్ 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడుతూ.. రౌడీషీటర్లు మాట్లాడుకుంటున్న వీడియో రెండు రోజుల క్రితమే తమ దృష్టికి వచ్చిందని, దానిపై లోతుగా విచారిస్తున్నట్లు చెప్పారు. కాగా, వీడియో బయటకు రావడంతో ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి శుక్రవారం సన్నిహితులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. తన ప్రాణానికి సంబంధించిన వ్యవహారం పోలీసుల దృష్టికి వచ్చినా..అధికారులు తనకు సమాచారం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిసింది. నిరసనగా గన్‌మెన్లను ఎస్పీకి సరెండర్ చేస్తానన్నట్టు సమాచారం.

**కూపీ లాగుతున్న పోలీసులు**

కోటంరెడ్డిని ఉద్దేశించి వ్యాఖ్యలు చేసిన రౌడీషీటర్ల వ్యవహారాన్ని పోలీసులు సీరియస్‌గా తీసుకున్నారు. వీడియోలో ఉన్న రౌడీషీటర్ జగదీశ్ ఇప్పటికే జైల్లో ఉండగా, మిగిలిన వారిని బాలాజీనగర్ పోలీసులు అదుపులోకి తీసుకుని లోతుగా విచారిస్తున్నారు.

## సివిల్ దుస్తుల్లో.. పోలీస్ విధులా?

అమరావతి



పోలీసులు.. సివిల్ దుస్తుల్లో వచ్చి ఎలా విధులు నిర్వర్తిస్తారని హైకోర్టు సూటిగా ప్రశ్నించింది. అలా సివిల్ దుస్తుల్లో రావడానికి వీల్లేదని, అది నిబంధనలకు విరుద్ధమని తేల్చి చెప్పింది. పోలీసు యూనిఫాంలో కాకుండా సివిల్ దుస్తుల్లో వచ్చి అరెస్ట్ చేయడానికి వీల్లేదని, అది డీకే బసు కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పునకు విరుద్ధమని స్పష్టం చేసింది. సివిల్ దుస్తుల్లో వస్తే వారు పోలీసులని ఎలా తెలుస్తుందని ప్రశ్నించింది. సివిల్ దుస్తుల్లో వచ్చి తమ విధులను అడ్డుకున్నారంటే ఎలా కుదురుతుందని నిలదీసింది. సివిల్ దుస్తుల్లో పోలీసులు లా అండ్ ఆర్డర్ విధులు నిర్వర్తిస్తామంటే కుదరదంది. ఇంటెలిజన్స్ అధికారులు సివిల్ దుస్తుల్లో ఉన్నప్పటికీ, వారి బాధ్యత శాంతి భద్రతల పరిరక్షణ కాదని, వారున్నది కేవలం ప్రభుత్వానికి సమాచారాన్ని చేరవేయడానికి మాత్రమేనని గుర్తు చేసింది. బనియన్‌లు, డ్రాయర్లు, టీ షర్టుల్లో వచ్చి తాము పోలీసులమంటే ప్రజలకు ఎలా తెలుస్తుందని వ్యాఖ్యానించింది. అసలు సివిల్ దుస్తుల్లో విధులు నిర్వర్తించే ప్రివిలేజీలేవీ పోలీసులకు లేవంది. కనీసం సఫారీ దుస్తుల్లో ఉన్నా కొంతవరకు అర్థం చేసుకోవచ్చునంది. ఎస్‌బీ (స్పెషల్ బ్రాంచ్) పోలీసులు కోవూరు మాజీ శాసనసభ్యుడు నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి వాహనం తనిఖీ సందర్భంగా జరిగిన తోపులాటకు సంబంధించిన వీడియో ఫుటేజీని తమ ముందుంచాలని పోలీసులను ఆదేశించింది. అంతేకాక ఈ కేసుకు సంబంధించి కేసు డైరీని కూడా తమ ముందుంచాలంది. ఈ మేరకు న్యాయమూర్తి డాక్టర్ జస్టిస్ యడవల్లి లక్ష్మణరావు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.

**నాపై కేసు కొట్టేయండి...**

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గత నెలలో శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో పర్యటించిన సమయంలో వాహనాలను తనిఖీ చేస్తున్న తనపై కోవూరు మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ తదితరులు దాడి చేసి గాయపరిచారంటూ స్పెషల్ బ్రాంచ్ (ఎస్‌బీ) కానిస్టేబుల్ కరణం మాలకొండయ్య ఫిర్యాదు చేశారు. దీని ఆధారంగా దగ్గామిట్ట పోలీసులు ప్రసన్నకుమార్‌రెడ్డి తదితరులపై అక్రమ కేసు నమోదు చేశారు. దాన్ని కొట్టేయాలని కోరుతూ ప్రసన్నకుమార్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు తాజాగా విచారణ జరిపింది.

**సివిల్ దుస్తుల్లో వచ్చి... ఏమైనా చేస్తామంటే ఎలా?**

పిటిషనర్ తరఫున న్యాయవాది వి.రూపేష్ కుమార్‌రెడ్డి వాదనలు వినిపించారు. ఘటన జరిగిన ప్రదేశంలో ప్రసన్నకుమార్‌రెడ్డి లేరని, ఆయన ఎవరినీ తోసివేయలేదని తెలిపారు. ఫోటోలను పరిశీలిస్తే అన్ని విషయాలు తెలుస్తాయంటూ కోర్టుకు సమర్పించారు. వాటిని పరిశీలించిన న్యాయమూర్తి.. సివిల్ దుస్తుల్లో విధుల్లో ఉన్న వారి గురించి ఆరా తీశారు. వారు పోలీసులని రూపేష్ చెప్పడంతో, న్యాయమూర్తి ఒకింత విస్మయం వ్యక్తం చేశారు. పోలీసులు సివిల్ దుస్తుల్లో విధులు నిర్వర్తించడం ఏమిటంటూ ప్రశ్నించారు. స్పెషల్ బ్రాంచ్ పోలీసులు సివిల్ దుస్తుల్లో విధులు నిర్వర్తిస్తారన్న రాష్ట్ర పబ్లిక్ ప్రాసిక్యూటర్ (పీపీ) మెండ లక్ష్మీనారాయణ చెప్పారు. అయితే న్యాయమూర్తి దీంతో విభేదించారు. పోలీసులు ఎప్పుడూ యూనిఫాంలోనే ఉండి విధులు నిర్వర్తించాల్సి ఉంటుందని తేల్చి చెప్పారు. ఈ విషయంలో పోలీసు మాన్యువల్‌ను సైతం పరిశీలిస్తామని స్పష్టం చేశారు. సివిల్ దుస్తుల్లో వచ్చి ఏమైనా చేస్తామని అంటే ఎలా..? అని ప్రశ్నించారు. ఈ మొత్తం ఘటనలో ప్రసన్నకుమార్‌రెడ్డి పాత్ర కీలకమని, ఆయన ప్రోద్బలంతోనే కానిస్టేబుల్‌పై దాడి జరిగిందని పబ్లిక్ ప్రాసిక్యూటర్ పేర్కొన్నారు. గాయపడిన కానిస్టేబుల్‌కి సర్జరీ కూడా జరిగిందన్నారు.

**యూనిఫాంలో లేనప్పుడు పోలీసని గుర్తించడం ఎలా..?**

అనంతరం న్యాయమూర్తి జోక్యం చేసుకుంటూ... గాయపడ్డారని చెబుతున్న కానిస్టేబుల్ పోలీసు యూనిఫాంలో లేరని గుర్తు చేశారు. యూనిఫాంలో లేనప్పుడు పోలీసని గుర్తించడం ఎలా? అని ప్రశ్నించారు. యూనిఫాం ధరించి చట్ట ప్రకారం విధులు నిర్వర్తిస్తున్నప్పుడే ఆరోపణలకు బలం చేకూరుతుందన్నారు. ఇంటెలిజన్స్, స్పెషల్ బ్రాంచ్ పోలీసులకు యూనిఫాం ఉండదని పీపీ చెప్పగా, అలా అయితే మరి వారు లా అండ్ ఆర్డర్ విధులు ఎలా నిర్వర్తిస్తారని న్యాయమూర్తి ప్రశ్నించారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి ఘటనకు సంబంధించిన వీడియో ఫుటేజీ, కేసు డైరీని తమ ముందుంచాలని పోలీసులను ఆదేశిస్తూ తదుపరి విచారణను సెప్టెంబర్ 8కి వాయిదా వేశారు.

# అందరూ ఆరోగ్యంగా జీవించాలి





పూతలపట్టు స్వర్ణ సాగర్ ఆగస్టు 29

పూతలపట్టు మండలం ఆకనాబట్టు గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం ఐ సి టి సి మొబైల్ క్యాంప్ జరిగినది 104 క్యాంపు జరిగినది ఐ సిటిసి క్యాంపు నందు హెచ్ఐవి ఆర్ పి ఆర్ హెచ్ బి ఎస్ ఏ జి. హెచ్ సివి. బిపి షుగర్ మరియు జనరల్ చెకపచేయబడినది సుమారు 48 మంది ఐ సి టి సి క్యాంపు నందు పాల్గొన్నారు అదేవిధంగా 104 క్యాంపులో 105 మందికి షుగర్ మాత్రలు ఇవ్వడం జరిగింది 135 మందికి బీపీ చెక్ అప్ చేయడమైనది ఈ కార్యక్రమంలో డాక్టర్ అరవింద్ మెడికల్ ఆఫీసర్ మనోజ్ డియో మాధవి ఎంఎల్ హెచ్ కే అశోక్ కుమార్ ఎమ్ఐ సిటిసి శోభ కౌన్సిలర్ ఏఎన్ఎం లత సచివాలయం ఏఎన్ఎం రాధా ఆశ వర్కర్ల . రీటా. సర్పంచ్ ఎమ్మెస్ మనీ తదితరులు పాల్గొన్నారు

## నవజీవన్ ఆర్గనైజేషన్ సిసిపియు ఆధ్వర్యంలో హెచ్.ఐ.వి మరియు ఎయిడ్స్ పై అవగాహన

### నవజీవన్ సి సి పి యు మేనేజర్ కే.బాలాజీ.

స్వర్ణ సాగరం (నాయుడుపేట) ఆగస్టు29.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశముల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ విభాగం సహకారంతో ఈరోజు నవ-జీవన్ ఆర్గనైజేషన్ -సి.సి- పి.యు- ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో " ఇంటెన్సిఫైడ్ ఐ.ఇ.సి క్యాంపెయిన్" కార్యక్రమం ద్వారా హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై అవగాహన సదస్సును సూళ్ళూరుపేట లోని "ప్రభుత్వ జూనియర్ కళాశాల" నందు నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమములో భాగముగా ప్రాజెక్ట్ మేనేజర్ అయిన కె. బాలాజి మాట్లాడుతూ, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాప్తి కారకాలు, ఎలా వ్యాపించదు, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ లక్షణాలు, అవి రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో కలసి జీవించాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్, క్షయ వ్యాధి సంబందం గూర్చి, సుఖ వ్యాధులు మరియు చికిత్స గూర్చి, డ్రగ్స్ వాడకం వలన కలిగే ఇబ్బందులు, కండోమ్ యొక్క ఉపయోగము గూర్చి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ ఏక్ట్ 2017, ఎ.ఆర్.టి మందులు, ఏ.పి.శాక్స్ యాప్ ,టోల్ ఫ్రీ నెంబర్ 1097 గూర్చి తెలుపు తూ, మీ ద్వారా తెలియని వాళ్లకు తెలియజేయమని చెప్పడం




జరిగింది. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ కె. శ్యామ్ కుమార్, లెక్చరర్ పి.రమేష్, ఓ.ఆర్.డబ్ల్యూలు కె.మంజుల, టి. నందిని, ఎ.యన్.యమ్- జి. శ్రీ లత, పి.ఇ లు మరియు 60 మంది విద్యార్థులు పాల్గొనడం జరిగింది. తదుపరి సూళ్ళూరు ఏరియాలో హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై అవగాహన కల్పించడం కోసం మీటింగ్ మరియు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో 65 మంది ప్రజలు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది. వీరిలో 14 మంది ప్రజలుకు నవజీవన్ సంస్థ ఎ.యన్.యమ్ ద్వారా హెచ్.ఐ.వి పరీక్షలు చేయించి స్థితిని వారికి తెలియజేయడం జరిగింది.

## కోటలోని ఏ.వి.కే.ఆర్ పాఠశాలలో తెలుగు భాష,క్రీడా దినోత్సవ వేడుకలు





కోట స్వర్ణసాగరం ఆగస్టు 29

కోట మండలం కోటలోని ఏవికేఆర్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దువ్వూరు కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవం,జాతీయ క్రీడా దినోత్సవం వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ముందుగా మాంత్రికుడు మేజర్ ధ్యాన్ చంద్, తెలుగు భాష అభ్యున్నతికి కృషి చేసిన గిడుగు వెంకట రామ్మూర్తి ల జయంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం విద్యార్థులకు తెలుగు భాష యొక్క గొప్పతనంను వివరించారు. అనంతరం విద్యార్థిని,విద్యార్థులకు ఆటలు పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపా ధ్యాయులు కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ వ్యవహారిక తెలుగు భాషను భావితరాలకు వారసత్వంగా అందించిన కవి గిడుగు వెంకట రామమూర్తి జయంతిని జరుపుకోవటం చాలా ఆనందంగా ఉందని అన్నారు.తెలుగు భాష గొప్పతనం విశిష్టతను భావితరాలకు అందిచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గుర్తు చేశారు.జాతీయ క్రీడా దినోత్సవం ఉద్దేశించి కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు చిన్నతనం నుండే విద్యతో పాటు క్రీడలలో కూడా ఉత్సాహంగా పాల్గొని వారి ప్రతిభను కనబరచాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, కళ్యాణి, అంకయ్య, శీనయ్య,గిరిధర్ రెడ్డి,రమాదేవి, నరసింహారావు, జమీల,అప్పర, కృష్ణయ్య,వల్లి అహ్మద్,మల్లికార్జున్, రాంబాబు, అరుణశ్రీ,అరుణకుమారి, తిరుపతి నాయుడు, కోటేశ్వరమ్మ, రేవతి,రాయులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పాలకవర్గాలతో సొసైటీలు బలోపేతం

### పేడూరు ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే సోమిరెడ్డి

తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం ఆగస్టు 29

ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలకు పాలకవర్గాల నియామకం ద్వారా రైతాంగానికి అనేక ప్రయోజనాలు కలుగుతున్నట్లు సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని పేడూరు వ్యవసాయ పరపతి సంఘం నిర్వహించిన అభినందన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి ఎన్ టి ఆర్ ప్రవేశపెట్టిన సింగల్ విండో పథకం అంచలంచెలుగా ఎదిగి ప్రస్తుతం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నాయన్నారు రైతులకు మొట్టమొదట7 శాతం రాయితీ కల్పించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. దీర్ఘకాలిక రుణాలకు ఎకరాకు రూ 3 లక్షలు క్రాఫ్ రుణాలుగా ఎకరాకు రూ 45000 సొసైటీలు అందిస్తున్నాయన్నారు ఈ సందర్భంగా బాధ్యతలు చేపట్టిన చైర్ పర్సన్ గూడూరు నారాయణ డైరెక్టర్లు ప్రవీణ్ సీనయ్యలను అభినందించారు. గోడౌన్ విశాలంగా నిర్మించేందుకు స్థల సేకరణకు దాతలు ముందుకు రావాలన్నారు ఈ కార్యక్రమంలో సీఈవో రమణమూర్తి జాఫర్ సాహెబ్ కెనాల్ డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ సోమిరెడ్డి




శ్రీనివాసులు రెడ్డి తోటపల్లి గూడూరు సొసైటీ చైర్మన్ ఎస్ సురేష్ రెడ్డి రైతు నేత రాధాకృష్ణ రెడ్డి మండల టిడిపి అధ్యక్షులు రఘుబాబు సీనియర్ నాయకులు ముత్యాల శ్రీనివాసులు తలమంచి నాగేశ్వరరావు మన్నెం మధుసూదన్ గౌడ్ మాగుంట రమణారెడ్డి అన్నం శ్రీనివాసులు మొద్దు శ్రీనివాసులు గండవరం సోమశేఖర్ రెడ్డి బి నవీన్ ఎస్ శివయ్య పి రాధాకృష్ణ అన్నం నవీన్ రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు

తిరుపతి

చిత్తూరు నెల్లూరు అనంతపురం

విలేకరులు కావలెను

సంప్రదించండి : 9440352036

## అవినీతి రహితంగా పేదలపక్కా ఇళ్ల నిర్మాణాలు



కొలిదిబ్బ లో గృహ నిర్మాణాలను పరిశీలించిన ఎమ్మెల్యే సోమిరెడ్డి

తోటపల్లి గూడూరు స్వర్ణసాగరం ఆగస్టు 29

అవినీతి రహితంగా పేద వర్గాలకు పక్కా ఇళ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు శుక్రవారం పేడూరు పంచాయతీ కొలిదిబ్బ లో నిర్మాణంలోని గృహాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైసీపీ పాలనలో గృహ నిర్మాణాలు అవినీతికి అడ్డంగా మారినట్లు విమర్శించారు. విజిలెన్స్ విచారణలో మొదటి దశలో దాదాపు రూ 110 కోట్లు అవినీతి వెలుగు చూచినట్లు తెలిపారు. రూ 2.55 లక్షలతో గిరిజనులకు నాణ్యమైన గృహాలు నిర్మించాలని తమ పార్టీ నాయకులకు సూచించినట్లు తెలిపారు. ఈ పరిశీలనలో సోమిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి ఎస్ సురేష్ రెడ్డి గూడూరు నారాయణ మొద్దు శ్రీనివాసులు సీనియర్ నాయకులు ముత్యాల శ్రీనివాసులుస్థానిక నేతలు పాల్గొన్నారు

## పంట కోత ప్రయోగాలు పారదర్శకంగా ఉండాలి



ఎం ఏ ఓ శిరీష రాణి

తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం ఆగస్టు 29

పంట కోత ప్రయోగాలు పారదర్శకంగా ఉండి రైతాంగానికి ఉపయోగపడాలని మండల వ్యవసాయ అధికారి శిరీషా రాణి పేర్కొన్నారు. మండల వ్యవసాయ కార్యాలయంలో శుక్రవారం పంటకోత ప్రయోగాల నిర్వహణపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల గణాంకాధికారి రాంప్రసాద్ వ్యవసాయ సహాయకులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడంతో పాటు పంటకోత ప్రయోగాలకు క్షేత్ర ఎంపిక ప్రయోగం చేయు పద్ధతి ఇతర వివరాలను కూలంకషంగా వివరించారు. ఈ శిక్షణా కార్యక్రమాలలో మండల ఇన్చార్జి తహసిల్దార్ శివయ్య మండలంలోని ఏఈఓ విఏఏ వీ హెచ్ ఏ

## శ్రీ గోపాలకృష్ణయ్య పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం




బుచ్చిరెడ్డిపాలెం స్వర్ణసాగరం ఆగస్టు 29

శ్రీ గోపాలకృష్ణయ్య పాఠశాలలో శుక్రవారం తెలుగు భాషా దినోత్సవం నిర్వహించారు. ముందుగా ఉపాధ్యాయులందరూ . గిడుగు రామ్మూర్తి పంతులుగారీ . చిత్రపటానికి మాలాలంకరణ చేశారు. చిన్నారులు అచ్చులను పలకపై వ్రాసుకుని ఆ అక్షరానికి సంబంధించిన పదాన్ని చక్కగా పలికారు. 5 6 7 తరగతి విద్యార్థులు 20,. తెలుగు పద్యాలను . ఆగకుండా సామూహికంగా కంఠస్థం చేశారు. మూడో తరగతి విద్యార్థులు ఆరు శతక పద్యాలను చక్కగా తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ నేలనూతల శ్రీధర్ మాట్లాడుతూ గ్రాంధిక భాషలో ఉన్న మన తెలుగును వ్యవహారిక భాషలో సులభతరం చేసి నేడు మనం మాట్లాడుకునే తెలుగు భాష కు బిక్ష పెట్టినది గిడుగు రామ్మూర్తి పంతులుగారు. తెలుగు బాగా నేర్చుకున్న వారికి . ఇతర భాషను సులభంగా వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేఖ ఉపాధ్యాయులు అమీరు గిరిజ ఆమని మాధవి, విజయలక్ష్మి రాజేశ్వరి, తల్లిదండ్రులు . విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వామివారి నిత్య అన్నదానానికి కూరగాయలు విరాళం



కాణిపాకం, ఆగస్టు 29 : స్వర్ణ సాగరం

నిత్య అన్నదానం కి కూరగాయలు విరాళం. కాణిపాకం శ్రీ వరసిద్ది వినాయక స్వామివారి నిత్య అన్నదానానికి కూరగాయలు విరాళం సుమారు 3 టన్నులు నిత్యా అన్నదానకి విరాళంగా అందజేశారు, దాత సుబ్రహ్మణ్యం మరియు సంధ్యారాణి , హైదరాబాద్ వాస్తవ్యులు, వీరికి దర్శనం ఏర్పాట్లు చేసి అనంతరం ఆశీర్వాద మండపంలో ఆశీర్వాదం అందించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈ.వో శ్రీ పెంచల కిషోర్ , అన్నదానం ఇన్చార్జి తిరుమలగిరి తదితరులు పాల్గొన్నారు,

## ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం




ఐరాల , ఆగస్టు 29 స్వర్ణ సాగరం

ఘనంగా జాతీయ క్రీడ దినోత్సవం. ఐరాల జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ప్రముఖ హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం ఐరాల ఉన్నత పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. వ్యాయామం తో ప్రతి ఒకరికి ఆరోగ్యం, క్రీడలలో విద్యార్థులు అందరూ పాల్గొనాలి అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు కె. సీతాపతి నాయుడు , రాజేష్ , ఉపాధ్యాయిని దీప్తి, పీ.టి మాస్టర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎడిఫై ఇంగ్లీష్ మీడియం పాఠశాల లో ఘనంగా తెలుగు భాషా దినోత్సవ సంబరాలు

శాంతిపురం స్వర్ణ సాగరం న్యూస్




శాంతిపురం లో ఉన్న ఎడిఫై ఇంగ్లీష్ మీడియం పాఠశాల లో తెలుగు భాషా దినోత్సవ సందర్భం గా నిర్వహించిన కార్యక్రమాలు ఘనంగా జరిగాయని పాఠశాల యాజమాన్యం తెలిపింది... ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన వివిధ రకాల కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి...పాటల పోటీలు, పద క్రీడల పోటీలు నిర్వహించి గెలుపొందినవారికి బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ మేనేజ్మెంట్ సి. శ్రీనివాసులు , డి ఈశ్వరఆచారి, హెచ్ఎం వి .నవనీత , ఉపాధ్యాయులు బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## వృద్ధులు వికలాంగులకు అన్నదానం




ఏర్పేడు-స్వర్ణసాగరం:-

ఏర్పేడు మండలంలోని వికృతి మాల నీలాద్రి అపార్ట్మెంట్స్ లోని శ్రీ లక్ష్మి నరసింహ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆదర్శ నిలయం లోని వృద్ధులు,వికలాంగులకు పులిచేర్ల మండలం దిన్నుపాటి వారిపల్లి గ్రామం కు చెందిన గుండ్లపల్లి తాతమ్మ కుటుంబ సభ్యులు ఆమె రెండవ వర్ధంతి సందర్భంగా శుక్రవారం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆషా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు జూలియన్ రాజు పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకరాలు సైదమ్మ మాట్లాడుతూ వృద్ధులు, వికలాంగులు సుమారు 50 మంది తమ ఆశ్రమంలో ఆశ్రయం పొందుతున్నారని అన్నారు. తాతమ్మ కుటుంబ సభ్యులు అన్నదానం చేయటం ఆనందంగా ఉందన్నారు. దాతలు ఎవరైనా ముందుకొచ్చి మీకు తోచిన విధంగా సహాయం చేయవచ్చని కోరారు. ప్రభాకర్ మాట్లాడుతూ తన తల్లి కష్టపడి తమను ప్రయోజకులను చేసిందని ఆమె జ్ఞాపకార్థం ఆశ్రమంలో అన్నదానం చేశామని అన్నారు. ఆషా సంస్థ అధ్యక్షుడు జూలియన్ రాజు చేస్తున్న సేవా కార్యక్రమాలను స్ఫూర్తిగా తీసుకొని తమ వంతు ఏదో ఒకటి చేయాలన్న ఆలోచనతో ఈ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ప్రతి ఒక్కరూ వారికి తోచిన విధంగా లేని వారికి సహాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో తాతమ్మ కుటుంబ సభ్యులు ప్రభాకర్,హరి బాబు,చంద్రిక, తేజోవతి,ప్రజ్ఞ,గోవర్ధన్,దాము, ఏకాంబరం,రుకేష్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో హైవే పనులు చేస్తున్న మహిళా మృతి





కాణిపాకం, ఆగస్టు 29 స్వర్ణ సాగరం

తిరుపతి బెంగళూరు ఆరు లైన్ల జాతీయ రహదారిలో కాణిపాకం సమీపంలో తిరువనం పల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో హైవే పనులు చేస్తున్న కార్మికురాలు చిగర పల్లెకు చెందిన ప్రమీల (40) అనే మహిళ అక్కడికక్కడే మృతిచెందారు. తిరుపతి నుంచి బెంగళూరు వైపు వెళ్తున్న ప్రైవేటు అంబులెన్స్ ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. ప్రమాదంలో ప్రమీల మృతదేహం తునా తునకలై రోడ్డుపై పడింది. కాణిపాకం ఎస్సై నరసింహ యాదవ్ సంఘటనా స్థలానికి చేరుకుని, ప్రమాదం జరిగిన ఘటన తీరును పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# శాంతిపురం శివాలయం వీధి యువత చే రక్తదాన శిబిరం





శాంతిపురం స్వర్ణసాగరం న్యూస్

శాంతిపురం మండలం శాంతిపురం శివాలయం వీది లో శ్రీ వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా శాంతిపురంశివాలయం వీధి యువత ఆధ్వర్యంలో రక్తదా న శిబిరంఏర్పాటు చేశారు యువత మాట్లాడుతూ భారత దేశం లోరోజుకుసుమారు12,000మందిరక్తందొరక చనిపోతున్నారని ఇలాం టి సందర్భంగా యువత ముందుకు వచ్చి ఒక చుక్క రక్తం ఒక కొత్త జీవితం రక్తదానం చేయండి ప్రాణాలను కాపా డండి అంటూ వినాయక చవితి సందర్భంగా ప్రజల మం చి కొరకు ఎన్నడూ లేని విధంగా శివాలయం వీధి నందు రక్తదాన శిబిరం వీకోట ప్రభుత్వ వైద్యశాల ద్వారా ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల అధ్యక్షులు విశ్వనాథ నాయుడు, సహకార బ్యాంక్ చైర్మన్ గోపాలప్ప,ఈడుగారమేష్,ఆర్ఎస్ నాగరాజు, చిన్నారి దొడ్డి పంచాయతీఅధ్యక్షుడుశ్రీనివాసరెడ్డి,టీడీపీముఖ్య నాయకులు,వీకోట సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మురళి,ల్యాబ్టెక్నీషియఎసుబ్రహ్మణ్యం,కోకిల పాల్గొన్నారు

# కెనమాకులపల్లి గ్రామంలో వినాయక చవితి సంబరాలు





**కాణిపాకం లడ్డు 5 కేజీలు లడ్డు వేలం పాటలో 40 వేల రూపాయలు**

శాంతిపురం స్వర్ణ సాగరంలో

శాంతిపురం మండలం కెనమాకులపల్లి పంచాయితీ కెనమాకులపల్లి గ్రామం గ్రామంలో వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా కాణిపాకం ఐదు కేజీలు లడ్డును వేలం పాటు జరిపించారు, అదే గ్రామానికి చెందిన శివకుమార్ 40 వేల రూపాయలకు లడ్డును కైవసం చేసుకున్నాడు కెనమాకులపల్లి గ్రామంలో పురవీధులలో వినాయకుని ఊరేగింపు అంగరంగ వైభవంగా బాణ సంచులు పేలుస్తూ భక్తులు మంగళహారతులతో స్వామివారిని దర్శించుకున్నారు భజన బృందం అద్భుతంగా వాయిద్యాలు వాయించి గ్రామస్తుల ఆకట్టుకున్నారు, ఈ కార్యక్రమంలో యువత చాలా అద్భుతంగా బాణ సంచులు పేలుస్తూ డ్యాన్సులతో ఊరేగింపు నిర్వహించారు

# సూపర్ సిక్స్ అమలులో...సీఎం చంద్రబాబు మార్క్..?





-శ్రీ శక్తి విజయోత్సవ సభలో ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం థామస్

శ్రీరంగరాజపురం: స్వర్ణ సాగరం:

(ఆగస్టు 29) ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా సూపర్ సిక్స్ పథకాలను ఏడాదిలోని అమలు చేసిన ఘనత సీఎం చంద్రబాబు మార్కు రాజకీయం ప్రస్ఫుటంగా కనబడుతోంది ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం థామస్ స్పష్టికరించారు. శుక్రవారం మండలంలోని పుల్లూరు క్రాస్ లో ఉన్న ఎస్ఎల్వీ కళ్యాణ మండపంలో నియోజకవర్గ మహిళల ఆధ్వర్యంలో శ్రీ శక్తి విజయోత్సవ మహాసభ జరిగింది. ఈ సందర్భంగా జిల్లా తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు అరుణ ముందుగా మాట్లాడుతూ సీఎం చంద్రబాబు మహిళల పట్ల ఉన్న గౌరవంతోనే ప్రతి పథకం మహిళల పేరిట లెక్కించి ఇవ్వడం జరుగుతుందన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా నేడు యావత్తు మహిళా లోకం ఫ్రీ బస్సు పథకం ఆంధ్రప్రదేశ్లో దూసుకుపోతుందన్నారు. ఈ పథకం చంద్రబాబు నాయుడు ఘనతకు నిలువెత్త నిదర్శనం అన్నారు. మహిళలపై త్వరలో తనదైన ముద్ర వేయడానికి, ప్రతి కుటుంబంలో ఒక్కొక్క మహిళ ఉద్యోగగా తయారు చేయడానికి తను కంకణం కట్టుకున్నానని ఆశాభావ వ్యక్తం చేశారు, నియోజకవర్గ స్థాయిలో పారిశ్రామిక వాడగా తయారు చేయడానికి తను నిత్యం వివిధ కంపెనీల నేతలతో సంప్రదింపులు జరుగుతూ ఉందన్నారు. రానున్న నాలుగేళ్ల కాలంలో నియోజకవర్గాన్ని పారిశ్రామిక హక్కుగా తీర్చి దిద్ది, ఒక ఆదర్శ ఎమ్మెల్యేగా నియోజకవర్గం నిలబడతానని మహిళలు ఎదుట హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మండల పార్టీ అధ్యక్షులు గంధమనేని జయశంకర్ నాయుడు, స్వామి దాస్, రుద్రయ్య నాయుడు, చంగల్రాయ్ యాదవ్, జిల్లా ,రాష్ట్ర కార్యదర్శి గంధమ నేని జయశంకర్ నాయుడు, సీనియర్ నాయకులు వేమన నాయుడు, మండల అభివృద్ధి అధికారి మోహన్ మురళి, వెలుగు సమాఖ్య అధికారి రోజా, స్వయం సహాయక గ్రూపుల మహిళలు, నేతలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీటి బోరుమోటరు మరమ్మత్తులు

ఏర్పేడు-స్వర్ణసాగరం:-



తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం యండి పుత్తూరు గ్రామంలోని మిట్ట ఇండ్లుకి సంబందించిన త్రాగునీటి మోటరు రెండు రోజుల క్రితం మరమ్మత్తులకు గురైంది. విషయం తెలుసుకున్న సర్పంచ్ మోహనప్రియ పంచాయతి కార్యదర్శి ఇంజినీరింగ్ అసిస్టెంట్ లతో కలిసి వెళ్లి మెకానిక్ని పిలిపించి మోటర్ పైకి తీయించగా పూర్తిగా కాలిపోయిందని తెలుసుకొని మెకానిక్తో మాట్లాడి కట్టించుకురమ్మన్నారు. ఈ రోజు మరమ్మత్తులు చేయించిన మోటర్ను బిగించి మిట్ట ఇండ్లుకి నీరు అందించడమైనది. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి ఝాన్సి ఇంజినీరింగు అసిస్టెంట్ యోగేష్లు పాల్గొన్నారు.

# జడ్పీ ఉన్నత పాఠశాల లో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం మరియు జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు

వరదయ్య పాలెం స్వర్ణ సాగరం ఆగస్టు 29

వరదయ్య పాలెం మండలం కారిపాకం జడ్పీ ఉన్నత పాఠశాల లో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం మరియు జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలుతెలుగు భాషా దినోత్సవం మరియు జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల కారిపాకం నందు వైభవంగా జరిగాయి.

వ్యవహారిక భాష పితామహుడైన గిడుగు రామ్మూర్తి పంతులు గారి జయంతి సందర్భంగా జరుపుకునే తెలుగు భాషా దినోత్సవం గురించి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీంద్రారెడ్డి సవివరంగా తెలియజేశారు. క్రీడలు యొక్క గొప్పతనం గురించి తెలియజేస్తూ విద్యార్థులు క్రీడా స్ఫూర్తి కలిగి ఉండి తమ జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఈ సందర్భంగా తెలుగు ఉపాధ్యాయులు మునెమ్మ మరియు ఏడుకొండలయ్య మాట్లాడుతూ అమ్మ భాష యొక్క ఔనత్యాన్ని, వ్యవహారిక భాష ఉద్యమ నేపథ్యాన్ని వివరించారు. వ్యాయామ ఉపాధ్యాయులు మనోహర్ మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, సమయస్ఫూర్తి, సామాజిక జీవనము మరియు



మంచి ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖన, తెలుగు పద్యాలాపన మరియు క్విజ్ పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది.

# బుగ్గవీధి లంబోదరునికి దర్శించుకున్న పోలీసులు, తేదేపా నాయకులు

రాష్ట్రాభివృద్ధికి విఘ్నాలు తొలగించమని ఆకాంక్షించిన -డిఎస్పి శ్రీనివాసులు

రేణిగుంట స్వర్ణ సాగరం ఆగస్టు 29

రేణిగుంట పట్టణంలోని బుగ్గ వీధి వినాయక నిమజ్జన కమిటీ సభ్యులు ఏర్పాటుచేసిన గణేశుని దర్శించుకోవడానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. జిఎం స్ట్రీట్ వద్దనున్న గణనాథుని రేణిగుంట పట్టణ డీఎస్పీ శ్రీనివాసులు, సీఐ జయచంద్ర, ట్రైని ఎస్ఐ స్వాతి, మరియు తెలుగుదేశం నాయకులు పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా, కన్నా రెడ్డి, సీఆర్ఎస్ మద్దూర్ యూనియన్ నాయకులు కార్యదర్శి బాబు, చైర్మన్ సదాశివరెడ్డి, ప్రముఖులు లంబోదరుడిని దర్శించుకున్నారు. ప్రముఖులకు ముని, భాగ్యరాజు, కమిటీ సభ్యులు దుశ్శాలతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్రీ వినాయక నిమజ్జన కమిటీ సభ్యులందరినీ ప్రముఖుల అభినందించి వారందరినీ దుస్సాలువాతో పోలీసులు సత్కరించారు. ఆ వినాయకుడిని ప్రజలందరిని సుభిక్షంగా ఉండాలంటూ కోరినట్లు ప్రముఖులు తెలిపారు.









ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ముని కుమార్, భాగ్యరాజ్, కిరణ్, శీన, మధు, భక్తులు పాల్గొన్నారు.

# తెలుగు వెలగాలి- తెలుగు నేల వర్ధిల్లాలి






ఏర్పేడు-స్వర్ణసాగరం

జడ్.పి.హెచ్.ఎస్ ప్లస్ ఏర్పేడు నందు ఈరోజు జాతీయ క్రీడా దినోత్సవం మరియు తెలుగు భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయురాలు పి ముని కుమారి అధ్యక్షులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో భాను ప్రకాష్, వ్యాయామ ఉపాధ్యాయులు మణి, తెలుగు ఉపాధ్యాయులు మధు, హరి ప్రసాద్, శైలజ మేడం, గోపి సార్ మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కార్యక్రమం చివరన విద్యార్థులకు ఆటల పోటీ నిర్వహించి బహుమతి ప్రధానోత్సవం చేయడం జరిగింది.

# వైఎస్ఆర్ పార్టీ మండలం కమిటీ

స్వర్ణసాగరం ప్రతినిధి దక్కిలి



పత్రికా ప్రకటన

పార్టీ అధ్యక్షులు శ్రీ వై.యస్. జగన్ మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు.

"దక్కిలి మండల పార్టీ కమిటీ"ని నియమించడమైనది.

SPS NELLORE DISTRICT

VENKATAGIRI ASSEMBLY CONSTITUENCY

DAKKILI MANDAL PARTY COMMITTEE

| S.No. | Designation | Name |
|---|---|---|
| 1 | Vice-President | Ojili Anjaneyulu |
| 2 | Vice-President | Potela Venkata Ramana Yadav |
| 3 | General Secretary | Damerla Prasad |
| 4 | General Secretary | Nayuru Penchala Narasimhulu |
| 5 | General Secretary | Mettukuru Munendra |
| 6 | Treasurer | Jadapalli Janaki Ramaiah |
| 7 | Secretary | Podipigunta Suresh |
| 8 | Secretary | Chintala Subba Reddy |
| 9 | Secretary | Pari Penchalaiah |
| 10 | Secretary | P. Madhava Rao |
| 11 | Secretary | D. Nagabhushanam |
| 12 | Executive Member | B. Prasad |
| 13 | Executive Member | M. Gopal |
| 14 | Executive Member | Duthati Eswaraiah |
| 15 | Executive Member | G. Purushotham |
| 16 | Executive Member | Katti Narayana |
| 17 | Executive Member | Sanneboina Ramesh |
| 18 | Executive Member | S. Sundaraiah |
| 19 | Executive Member | Marella Ragavaiah |
| 20 | Executive Member | M. Lathish Reddy |
| 21 | Executive Member | Gujarath Balaguravaiah |
| 22 | Executive Member | B. Sivaiah |
| 23 | Executive Member | M. Madhu |
| 24 | Executive Member | P. Venkata Ramana |
| 25 | Executive Member | P. Koti |
| 26 | Executive Member | Mamidi Prabhakar |

తిరుపతి జిల్లా దక్కిలి మండలం వెంకటగిరి అసెంబ్లీ నియోజకవర్గం లో వై ఎస్ ఆర్ పార్టీ ప్రతిష్టాత్మ కంగా మండల పార్టీ కమిటీ ని ఏర్పాటు చేయడం జరిగింది. పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వర్యులు వై ఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాల మేరకు వెంకటగిరి నియోజకవర్గం వైఎస్ పార్టీ ఇంచార్జ్ నేదు- రమల్లి. రాంకుమార్ రెడ్డి సూచనలతో మండల పార్టీ అధ్యక్షులు, నాయకుల, సమక్షంలో వైఎస్ ఆర్ మండలంపార్టీ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది.మండలం పార్టీ అధ్యక్షులు చింతల. శ్రీనివాసులరెడ్డి మీడియా తో మాట్లాడుతూ ఈ కమిటీ లో కుల, మత, బడుగు బలహీన వర్గాల తో కలిపి కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది.మండలంలో అన్ని వర్గాలకు న్యాయం జరిగే విధంగా కమిటీ ఏర్పాటు. కమిటీలో వైస్ ప్రెసిడెంట్లు రెండు, జనరల్ సెక్రటరీలు మూడు,ట్రెజర్ గా ఒకరిని, సెక్రటరీ లుగా అయిదు,ఏక్స్ కి టి వ్ మెంబెర్స్ పదిహేను గా కమిటీని ఏర్పాటుచేశారు.

# వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి



కోట స్వర్ణసాగరం ఆగస్టు 29



కోట మండల పరిధిలోని ఆకుతోట వీది 1 లో వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు బుజ్జయ్య,కిషోర్ ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకలలో భాగంగా మూడవరోజు శుక్రవారం సాయంత్రం టిడిపి నేత నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డికి వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు శాలవా పూలమాలతో భాణసంచా వేడుకలు నడుమ ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు.అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.ఈ సందర్భంగా టిడిపి నేత నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కోట మండల ప్రజలు ప్రతి కార్యక్రమానికి తనని ముఖ్య అతిథిగా ఆహ్వానిస్తూ తనపై చూపిస్తున్న ప్రేమానురాగాలు వెలకట్టనేనివని సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గాది భాస్కర్,రఫీ, ఇస్మాయిల్,కిరణ్,వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తిలో వినాయక చవితి అన్నదానం





స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్

శ్రీకాళహస్తి పట్టణంలోని 18వ వార్డు, ఈశ్వరయ్య గిరిజన కాలనీలో వినాయక చవితి సందర్భంగా అన్నదాన కార్యక్రమం జరిగింది. స్థానిక డిఎస్పి నరసింహామూర్తి ఆధ్వర్యంలో సిపిఐ పార్టీ ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా డిఎస్పి నరసింహామూర్తి మాట్లాడుతూ, సిపిఐ పార్టీ ప్రజా సమస్యలపై పోరాటాలతో పాటు, ఇటువంటి సామాజిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అని పేర్కొన్నారు. అన్నదాన కార్యక్రమానికి తనని ఆహ్వానించినందుకు నిర్వాహకులకు, ఈశ్వరయ్య కాలనీ వాసులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జనుమాల గురవయ్య, పట్టణ కార్యదర్శి రోడ్డ గోపి, రెడ్డి వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు మహేంద్ర రెడ్డి, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు చారులత, శాఖ కార్యదర్శి మునెమ్మ, గంగమ్మ, పార్టీ పట్టణ నాయకులు మణికంఠ, మునిరాజా, మధు తదితరులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# తెలుగు భాషను గౌరవిస్తే.. తల్లిని గౌరవించినట్లే

-తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి కోశాధికారి.. పైనేని మురళి



కార్వేటి నగరం: (శ్రీరంగరాజపురం) స్వర్ణ సాగరం ( ఆగస్టు 29)

తెలుగు భాషను గౌరీవిస్తే.. తల్లిని గౌరవించినట్లేనని.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో తెలుగు తనానికి ఉన్న ఔన్నత్యం భారతదేశంలో... ఏ ఒక్కరికి లభించదని, అలాంటి భాషకు మనం బానిస అవ్వాలని తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి కోశాధికారి పైనేని మురళి పేర్కొన్నారు. శుక్రవారం కార్వేటినగరం మండలంలోని ఆర్ కె వి బి పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు తెలుగు భాష పై పలు ప్రసంగాలు ఇచ్చారు. ఈ సందర్భంగా తెలుగు భాషకు ఉన్న విలువలను వివరించారు. అనంతరం కార్యక్రమంలో భాగంగా తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి చారిటబుల్ ట్రస్ట్ కింద ఉచిత తెలుగు నిఘంటువుల ముద్రణ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సమితి మిత్ర బృందం పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తి పాత బస్టాండ్ వినాయక స్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమం



స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్

శ్రీకాళహస్తి పట్టణంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పాత బస్టాండ్ వినాయక స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు మరియు కత్తి రవి కుటుంబ సభ్యులు ముఖ్య అతిథులుగా విచ్చేసి, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి, సఫలీకృతం చేశారు. విచ్చేసిన భక్తులందరికీ అన్నప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో అనేక మంది భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు. ఆలయ కమిటీ సభ్యుల అంకితభావం మరియు సేవానిరతికి, కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో వారి సహకారానికి ప్రత్యేక ధన్యవాదాలు. ఈ అన్నదాన కార్యక్రమం ద్వారా ఆలయానికి వచ్చే భక్తులకు అన్నం అందించడమే కాకుండా, సామాజిక సేవలో కూడా ఆలయం ముందుంటుందని తెలియజేస్తుంది. కార్యక్రమంలో పాల్గొన్న స్వచ్ఛంద సేవకులకు కూడా ఆలయ కమిటీ కృతజ్ఞతలు తెలిపింది. భక్తులకు మరిన్ని సేవలు అందించేందుకు ఆలయ కమిటీ కృషి చేస్తుందని తెలియజేశారు.

# భక్తులకు లడ్డూలు వితరణ..

-తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి కోశాధికారి పైనేని మురళి



శ్రీ రంగరాజపురం: స్వర్ణసాగరం: (ఆగస్టు 29)

మండలంలోని ముద్దిగుప్పం గ్రామంలో వినాయక స్వామి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం 200 కుటుంబాలకు శ్రీ స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి ప్రసాదం లడ్డూలను వితరణ చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎంపీటీసీ సిద్దయ్య, వైఎస్ఆర్సిపి నాయకులు హేమాద్రి తదితర నేతలు పైనేని మురళిని దుస్సాలవాతో సన్మానించి, ప్రసాదం అందించారు. ఈ సందర్భంగా అతను గ్రామస్తులను అభినందించారు.

# చవితి వేడుకలను ఘనంగా నిర్వహించిన ఏ.ఎస్.పి.వర సిద్ధి వినాయక యూత్



రేణిగుంట స్వర్ణ సాగరం ఆగస్టు 29

శ్రీ వరసిద్ధి వినాయక యూత్ అన్నా స్వామి పల్లి ముచ్చేలి ముని శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో 300 మంది పైగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామస్తులే కాక పక్క గ్రామస్తులు కూడా అన్నదాన కార్యక్రమానికి తరలి వచ్చారు. ముచ్చెలి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వినాయక విగ్రహం దగ్గర అన్నదాన కార్యక్రమం జరిపిస్తుంటామని, నా జీవితాంతం ప్రతి సంవత్సరం అన్నదాన కార్యక్రమం జరిపిస్తానని ముచ్చెలి ముని శంకర్ రెడ్డి తెలియజేశారు. ఉదయం గణనాథుని ఏర్పాటు చేసిన స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వాహకులు ఏ ఎస్ పి యూత్ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలు చేశారు. ఈ సందర్బంగా ఏ.ఎస్.పియూత్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ ఈ చవితి పర్వదినాన గణనాధుని ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని, ఆయురారోగ్యాలు, సకల సంపదలు సిద్ధించాలని, సకల శుభాలు కలగాలని ఆకాంక్షించారు. ఆ విఘ్నేశ్వరుడి దయతో అన్ని విఘ్నాలు తొలగిపోయి, ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని, విజయాలు సిద్ధించాలని, గణనాధుని కరుణా కటాక్షాలతో ప్రతీ కుటుంబం సుఖ సంతోషాలతో అభివృద్ధి చెందాలని అభిలాషించారు. వినాయక చవితి పండుగ సందర్భంగా ప్రజలకు, అభిమానులకు వినాయకచవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ. ఎస్.పి యూత్ గ్రామస్తులు అభిమానులు గ్రామ యూత్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# చెన్నై నగరంలో వై.యస్. సునీల్ రెడ్డి కుమారుని నిశ్చితార్థ వేడుక వైభవంగా జరిగింది




స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్

చెన్నై నగరంలో నేడు మాజీ ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్ రెడ్డి సోదరుడు శ్రీ సునీల్ రెడ్డి కుమారుని నిశ్చితార్థ వేడుక అత్యంత వైభవంగా జరిగింది. ఈ శుభ సందర్భమున వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్టేట్ జాయింట్ సెక్రటరీ శ్రీ షేక్ సిరాజ్ భాషా మాజీ ముఖ్యమంత్రి శ్రీ వై.యస్. జగన్మోహన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బిసి విభాగం ఉపాధ్యక్షులు డాక్టర్ బత్తల హరి ప్రసాద్ , వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బిసి విభాగం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్. గంగాధరం యాదవ్ , శ్రీ ఇలియాజ్ కూడా ఉపస్థితులై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ ఘన కార్యక్రమంలో అనేక మంది ప్రముఖులు, బంధుమిత్రులు పాల్గొని నూతన జంటకు శుభాశీస్సులు అందజేశారు. ఈ సందర్భంగా సంప్రదాయబద్ధంగా వేడుకలు నిర్వహించబడ్డాయి. కుటుంబ సభ్యుల సమక్షంలో నిశ్చితార్థ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. వైయస్సార్ కుటుంబ సభ్యులు అందరూ ఈ వేడుకలో పాల్గొని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ నిశ్చితార్థ మహోత్సవం స్థానికంగా చాలా ప్రాముఖ్యతను సంతరించుకుంది.

# గణనాధుని సేవలో తమిళనాడు అడిషనల్ డీజీపీ బాల నాగదేవి

కాణిపాకం, ఆగస్టు 29 స్వర్ణ సాగరం



గణనాధుని సేవలు తమిళనాడు అడిషనల్ డీజీపీ బాల నాగదేవి శ్రీ స్వామి వారిని దర్శించుకున్న తమిళనాడు అడిషనల్ డిజిపి బాల నాగదేవి , స్వామివారిని దర్శించుకున్నారు, ఆలయ అధికారులు వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాటు చేసి అనంతరం ఆశీర్వాద మండపంలో వేద పండితుల చే ఆశీర్వాదం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసిన ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ కోదండపాణి, సి.ఐ శ్రీధర్ నాయుడు, కాణిపాకం ఎస్.ఐ నరసింహులు, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తి ప్రభుత్వ మహిళా ఇంటర్ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు





స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్

శ్రీకాళహస్తిలోని ప్రభుత్వ మహిళా ఇంటర్ కళాశాల నందు న్యాయ విజ్ఞాన సదస్సు శ్రీకాళహస్తి సీనియర్ సివిల్ జడ్జి బేబీ రాణి ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ న్యాయ విజ్ఞాన సదస్సు సమావేశంలో సీనియర్ సివిల్ న్యాయమూర్తి బేబీ రాణి విద్యార్థినులకు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు, బాల్య వివాహాలపై, మహిళల హక్కులపై, చట్టాలపై అవగాహన కల్పించారు. వరకట్న వేధింపులు, ఆస్తి హక్కులు, మానవ అక్రమ రవాణా వంటి వివిధ చట్టపరమైన అంశాలపై వివరణాత్మక సమాచారం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నేటి సమాజంలో విద్యార్థినులు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులపై మరియు బాల్య వివాహాలపై అవగాహన పెంచుకోవాలని తెలిపారు. రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరుడికి వివిధ రకాల హక్కులు కల్పించబడ్డాయని, ఇదే క్రమంలో మహిళలకు సమాన హక్కులు ఉన్నాయని పేర్కొన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కుల గురించి మహిళలు అవగాహన పెంచుకొని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చిన్నారుల నుండి మొదలుకొని ప్రతి ఒక్కరికి చట్టాలలో ఉన్న హక్కులు, వాటిని సద్వినియోగం చేసుకునే అంశంపై ప్రతి ఒక్కరూ తెలుసుకున్నప్పుడే న్యాయాన్ని పొందగలుగుతారని సూచించారు. న్యాయస్థానం అందరికీ అందుబాటులో ఉండి సమాన హక్కులు కల్పిస్తుందని భావించాలని అన్నారు. మహిళలకు ఎక్కడైనా ఇబ్బందులు ఎదురైనా, ఇతర సమస్యలు ఉన్నా న్యాయస్థానాన్ని ఆశ్రయించి తమను తాము కాపాడుకునే హక్కులు ఉన్నాయని, వాటిని వివరించారు. విద్యావంతులుగా సమాజానికి అందుతున్న తరుణంలో ప్రతి విషయంపై అవగాహన పెంపొందించుకొని తమ వంతుగా సహాయాన్ని అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు రాజేశ్వరరావు, ప్రజ్ఞశ్రీ, శ్రీరామ్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీహరి రెడ్డి, లెక్చరర్ ఉదయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## దేవుడా.... అధ్వానంగా ఉన్న రోడ్లపై

# చారెడు మట్టేసేది ఎవరయ్యా?

పెళ్లకూరు స్వర్ణసాగరం ఆగస్టు 29.

బతికినంత కాలం కష్టాలతోనే సహవాసం చేస్తూ.... జానెడు కడుపు నింపుకోవడం కోసం ప్రతిరోజు వ్యవసాయ కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగించే గిరిజన కాలనీలకు వెళ్లే రోడ్లపై చారేడు మట్టి వేసే నాథుడే కనబడడం లేదని పలువురు గిరిజనులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని జుమానుగుంట, కిష్టప్పకండిగా, పాల చెరువు గ్రామాలలోని గిరిజన కాలనీలకు వెళ్లే గ్రావెల్ రోడ్లలో లోతైన గుంతలు ఏర్పడి వర్షపు నీరు చేరికతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎన్నో దశాబ్దాలుగా గిరిజన కాలనీకి వెళ్లే రోడ్లపై అధికారులు కానీ, పాలకవర్గం గానీ ఒక్క పైసా వెచ్చించి చారుడు మట్టి వేసిన దాఖలాలు లేవు. దాంతో ఇక్కడ రోడ్లన్నీ బురదమయంగా అస్తవ్యస్తంగా ఉన్నాయి. వర్షాకాల సమయంలో రోడ్లపై ఉన్న గుంతల్లో వర్షపు నీరు చేరికతో ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఎన్నికల సమయం లో మాత్రమే కనిపించే నాయకులు గిరిజన కాలనీ రోడ్ల అభివృద్ధిపై పట్టించుకోకపోవడంతో ఇక్కడ రోడ్లన్నీ దారుణంగా ఉన్నాయి. ఈ ప్రాంతాల నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లే విద్యార్థులు సైతం అనేక కష్టాలు పడుతున్నారు. ముఖ్యంగా అత్యవసర సమయాల్లో 104, 108 వాహనాలు గిరిజన కాలనీలకు వచ్చే పరిస్థితి లేదు. దాంతో ఇక్కడ గిరిజనులు ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని బిక్కుబిక్కుమంటూ బతుకుతున్నారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి గిరిజన కాలనీలకు వెళ్లే రోడ్లను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలని స్థానికులు కోరుతున్నారు.





# బాధితుల ఇండ్ల వద్దకే వెళ్లి ముఖ్యమంత్రి సహాయనిధిని అందజేసిన శ్రీమతి బొజ్జల బృందమ్మ





స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్

ఈ సందర్భంగా శ్రీమతి బొజ్జల బృందమ్మ మాట్లాడుతూ, పట్టణంలో కొంతమంది ఆరోగ్య పరిస్థితుల దృష్ట్యా, శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విన్నవించుకున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి వారి విన్నపాన్ని మన్నించి, ముఖ్యమంత్రి సహాయ నిధిని మంజూరు చేసినట్లు, ఆ నిధిని లబ్ధిదారుల ఇండ్ల వద్దకే వెళ్లి అందజేసి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకుంటున్నట్లు వివరించారు. రాష్ట్రంలో ఎన్నో సమస్యలున్నప్పటికీ, ముఖ్యమంత్రి పేదలకు ఈ విధంగా సహాయం అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈరోజు పట్టణంలో మునెమ్మ 35,814/- రూపాయలు, హరి సురేష్ బాబు గారికి 18,998/- రూపాయలు, డి. చెంగమ్మ గారికి 35,000/- రూపాయలు, పటాన్ భాషా గారికి 44,422/- రూపాయలు, వి. బాల వెంకట సుబ్రహ్మణ్యం గారికి 39,438/- రూపాయలు, అల్లం మానస గారికి 9,94,192/- రూపాయలు, మొత్తం 11,67,864/- రూపాయలు అందజేసినట్లు తెలియజేశారు. అంతేకాకుండా, ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ సంవత్సర కాలంలో శ్రీకాళహస్తి నియోజకవర్గంలో 147 మంది బాధితులకు 1,78,76,702/- రూపాయల సాయం అందించినట్లు, మహిళలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని శ్రీమతి బృందమ్మ తెలిపారు. పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్, పట్టణ ప్రధాన కార్యదర్శి కాసరం రమేష్, తిరుపతి పార్లమెంటు కోశాధికారి కంఠ రమేష్, గాదిపాకల గోపీనాథ్, షాకీర్ అలీ, గుర్రపు శెట్టి, మునికృష్ణ, ఖాదర్ బాషా, కరీం, అస్మత్, వెంకటేష్ చౌదరి, సి.ఎస్. మస్తాన్, రేణుకమ్మ, మల్లీశ్వరమ్మ, షఫీ, అమరావతి, అమ్మ, హేమంత్, నింద్ర సుధాకర్, గుత్తా విజయ్ కుమా ర్, రాకేష్, బాలాజీ, లెనిన్ బాబు, సతీష్, లోకేష్ తదితరులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముచ్చివోలు ఉన్నత పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం

జాతీయ క్రీడా దినోత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి



స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్

ముచ్చివోలు ఉన్నత పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఉపాధ్యాయులు తెలుగు భాష ప్రాముఖ్యతను, గిడుగు రామ్మూర్తి పంతులు సేవలను వివరించారు. అదేవిధంగా క్రీడల ప్రాధాన్యత, ధ్యాన్ చంద్ కృషిని విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులు తెలుగులో పద్యాలు, గీతాలు ఆలపించి సభికులను అలరించారు. ప్రభుత్వం తెలుగు భాషకు ప్రాధాన్యతనిచ్చి, పాఠశాలల్లో సమాంతరంగా తెలుగు మాధ్యమాన్ని కొనసాగించాలని విద్యార్థులు ఆకాంక్షించారు. వివిధ పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు ప్రదానం చేయడం జరిగింది. తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవాలను పురస్కరించుకొని పాఠశాలలో వేడుకలు ఘనంగా జరిగాయి. ఉపాధ్యాయులు తెలుగు భాష ప్రాముఖ్యతను, గిడుగు రామ్మూర్తి పంతులు కృషిని వివరించి, విద్యార్థులలో భాషాభిమానాన్ని పెంపొందించారు. క్రీడల ప్రాశస్త్యాన్ని, ధ్యాన్ చంద్ కృషిని వివరించి, క్రీడల పట్ల ఆసక్తిని కలిగించారు. విద్యార్థులు తెలుగులో పద్యగేయాలు ఆలపించి, తమ ప్రతిభను ప్రదర్శించారు. ప్రభుత్వం తెలుగు మాధ్యమానికి సమాన ప్రాధాన్యతనివ్వాలని, పాఠశాలల్లో తెలుగు మాధ్యమాన్ని కొనసాగించాలని విద్యార్థులు కోరారు. వివిధ పోటీలను నిర్వహించి, ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

# ఈ నెల 31న ముదిరాజ్ మహాసభ జిల్లా విస్తృత స్థాయి సమావేశం జయప్రదం చేయండి

## ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడు మారబోయిన రాంభద్రం

స్వర్ణ సాగరం డోర్నకల్ ఆగస్టు 29

తెలంగాణ ముదిరాజ్ మహాసభ మహబూబాబాద్ జిల్లా విస్తృత స్థాయి సమావేశం ఈనెల 31 ఆదివారం ఉదయం 10.30 గంటలకు బాలాజీ గార్డెన్ లో సమావేశం నిర్వహించడం జరుగుతుంది. ముదిరాజ్ మహాసభ మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు మారబోయిన రామ్ భద్రం, తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు ,డాక్టర్ బండ ప్రకాష్ ముదిరాజ్, రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ గుర్రాల మల్లేశం ముదిరాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్ ముదిరాజ్ ,రాష్ట్ర ఉపాధ్యక్షులు పిట్టల వెంకట్రాం నర్సయ్య ముదిరాజ్,రాష్ట్ర కార్యదర్శి నీలం దుర్గేష్ ముదిరాజ్, మరియు తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కాట భాస్కర్ ముదిరాజ్, మహబూబాబాద్ జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల చీఫ్ ప్రమోటర్ కొత్తూరు రమేష్ ముదిరాజ్, హాజరుకానున్నారు. జిల్లాలో ముదిరాజులు ఎదుర్కొంటున్న సమస్యలతోపాటు, ముదిరాజుల రాజకీయ భవిష్యత్ దిశా నిర్దేశం, రానున్న ఎన్నికల్లో ముదిరాజుల పక్షాన నిలబడి ముదిరాజులను గెలిపించడం అలాగే జిల్లాలో ముదిరాజులు,ఆర్థికంగా, రాజకీయపరంగా అభివృద్ధికి, భవిష్యత్తు ప్రణాళిక రూపకల్పన చేయుట కొరకు ఈ సమావేశంలో



చర్చించనున్నారు.. ఎజెండా సమావేశ ముఖ్య ఉద్దేశం 1) గ్రామస్థాయిలో రాజకీయ అవగాహన ,ముదిరాజ్ లు నాయకత్వం వహించే విధంగా చూడడం.2 ) ముదిరాజ్ మత్స్యకారులకు 50 సంవత్సరాలకే పెన్షన్ వచ్చే విధంగా పోరాటం చేయడం 3) గత సంవత్సరం లో అకాల వర్షంతో కొట్టుకుపోయిన చెరువులు, కుంటలు ,చేపల వలలకు నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్. 4) ప్రతి ముదిరాజ్ మత్స్యకారునికి రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమరుపరచాలని, 5) రానున్న స్థానిక గ్రామపంచాయతీ ఎంపీటీసీలు, జెడ్పిటిసి లు సర్పంచ్ లుగా నిలబడే వారికి రాజకీయ అవగాహన కల్పించడం ,వారికి పార్టీలకు అతీతంగా సీట్లు ఇచ్చుట విధంగా ముదిరాజ్ మహాసభ చూడడం.6 ) రాష్ట్ర ప్రభుత్వం సొసైటీలకు ఉచిత చేప పిల్లలకు బదులుగా ,నగదు బదిలీ కోసం కృషి ,పై డిమాండ్ లు సాదించుకునేందుకు ముదిరాజులు పెద్ద ఎత్తున తరలివచ్చి తమ సత్తా చాటాలని కోరారు. డోర్నకల్ మండల ఉపాధ్యక్షులు చెన్నబోయిన ఆంజనేయులు, రెడ్డబోయిన శంకర్, పగడాల అంజయ్య మండల నాయకుడు, పట్టణ అధ్యక్షుడు మామిడి రామ్మూర్తి, కార్యదర్శి బీమానబోయిన సత్యనారాయణ , సౌడం మహేష్, సూర మధు, మారబోయిన శ్రీనాథ్, మారబోయిన మామిడి నాగరాజు తదితరులు ఉన్నారు

## ఘనంగా మాతృభాషా దినోత్సవ వేడుకలు





స్వర్ణ సాగరం బుచ్చినాయుడు కండ్రిక

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు పండితులు శ్రీనివాసులు, సుబ్బారావు, ఆనందయ్య ఆధ్వర్యంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ధనుంజయ ఆధ్వర్యంలో శుక్రవారం తెలుగు మాతృభాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాతృభాష తెలుగు అన్నిటికంటే గొప్ప భాషా అని ఈ సందర్భంగా విద్యార్థులకు తెలియజేశారు. తెలుగు రచయిత యవశ్రీ మురళి ఆధ్వర్యంలో కల్లివెట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు తెలుగు దినోత్సవం సందర్భంగా విద్యార్థులు అక్షరాల ఆకృతులతో కూర్చొని తెలుగు భాష అభిమానం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## A B C D లు వస్తే చాలు నేను నేర్పిస్తా కంప్యూటర్..

### ఐడియల్ కంప్యూటర్ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్..



కనిగిరి స్వర్ణ సాగరం ఆగస్టు 29

కంప్యూటర్ నేర్చుకోవడానికి పెద్దగా నాలెడ్జ్ అవసరం లేదని పెద్ద పెద్ద చదువులు చదవాల్సిన పనిలేదని కేవలం ఏబిసిడిలు వస్తే ఎవరైనా కంప్యూటర్ నేర్చుకోవచ్చని ఐడియల్ కంప్యూటర్ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ తెలియజేసినారు.యువత సెల్ ఫోన్ లకు,టీవీలకు బైకులకు, సోషల్ మీడియాకు దూరంగా ఉండి కంప్యూటర్ పరిజ్ఞానం పై దృష్టి పెట్టి నేర్చుకుంటే అద్భుతాలు సృష్టించవచ్చని ఆయన యువతకు మార్గ నిర్దేశం చేశారు.వినాయక చవితి సందర్భంగా వన్ ప్లస్ వన్ కోర్స్ ఆఫర్ కూడా ఉందని తెలిపారు.శిక్షణ అనంతరం గవర్నమెంట్ సర్టిఫికేట్ అంద చేస్తామని, ఈ సర్టిఫికెట్ తో అన్ని రకాల గవర్నమెంట్ జాబ్స్, ప్రైవేట్ జాబ్స్ పొందటానికి అర్హులు అని వివరించారు. మొత్తం మీద కంప్యూటర్ జ్ఞానం ఇప్పుడు చదువు, ఉద్యోగం, వ్యాపారం, వ్యక్తిగత జీవితం అన్నింటికీ తప్పనిసరి అయింది అని తెలిపినారు.


## బంగారుపాళ్యం మండలం లో సెప్టెంబర్ 1నుండి స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణి



బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.ఆగస్టు 29

బంగారుపాళ్యం మండలానికి 21.827 స్మార్ట్ రేషన్ కార్డులు వచ్చినట్లు తహసీల్దార్ బాబు రాజేంద్రప్రసాద్ తెలిపారు వీటిని 30 వ తేదీ లోకల్ ప్రజాప్రతినిధుల ద్వారా సచివాలయం సిబ్బంది చే రేషన్ షాప్ వద్ద మరియు 1 వ తేదీ నుండి రేషన్ షాపులు వద్ద పంపిణీ చేయబడుననిబయోమెట్రిక్ విధానం ద్వారా కార్డు దారులు లేక వారి కుటుంబ సభ్యులకు మాత్రమే పంపిణీ చేయబడునని 1నుండి సెప్టెంబర్15 వ తేదీ వరకు బియ్యం తో పాటు కార్డు కూడా తీసుకోవచ్చునని ఈ పౌర సరఫరా యాప్ ద్వారా పంపిణీ చేయు విధానం గురించి సచివాలయం సిబ్బంది మరియు డీలర్లకు తహశీల్దారూ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.కార్డు దారులు స్మార్ట్ రేషన్ కార్డులు రేషన్ షాపులవద్ద తీసుకొవాలని తహసీల్దార్ బాబు రాజేంద్రప్రసాద్ తెలిపారు

## బంగారుపాళ్యం ఓటికే స్ట్రీట్ లో వినాయక చవితి మూడవరోజు వేడుకలు.




బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.ఆగస్టు 29

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండలంలో గల ఓటీకే స్ట్రీట్ నందు శుక్రవారం వినాయక చవితి సందర్భంగా మూడవరోజు అంగరంగ వైభవంగా భక్తులు వేడుకలు జరుపుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బంగారుపాళ్యం జమీందారీ వంశస్తులైన మాజీ జడ్పీ చైర్మన్ కుమార్ రాజా,మాజీ వైస్ ఎంపీపీ హిమకర్ రాజా, మండల వైసీపీ యూత్ అధ్యక్షులు దిలీప్ రాజా, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ప్రతి ఏటా జరిపే ఈ వినాయక చవితి పండుగను ఓటికే స్ట్రీట్ కు చెందిన పురుషులు మహిళలు పిల్లలు అత్యధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి పూజా కార్యక్రమాలు నిర్వహించి, కొబ్బరికాయలు కొట్టి, కర్పూర హారతులు ఇచ్చి స్వామివారికి తమ మొక్కుబడులను తీర్చుకున్నారు అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఉమాదేవి కృష్ణమూర్తి,బంగారుపాళ్యం మేజర్ పంచాయతీ ఉప సర్పంచ్ ఆర్. కామరాజు రాజుల వంశస్థులు,మురారి, రియల్ ఎస్టేట్ శంకర, తదితర చుట్టుపక్కల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## కనిగిరిలో వినాయక చవితి వేడుకలు

కనిగిరి స్వర్ణ సాగరం ఆగస్టు 29



కనిగిరి పట్టణంలో వినాయకుని ప్రతిష్ట పూజా వేదమంత్రాలు, తాళమేళాలతో పూజా కార్యక్రమం నిర్వహించారు.వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణ ప్రజలు ప్రతిష్ట పూజ నిర్వహించడం జరిగినది.హిందువులకు అత్యంత ముఖ్యమైన తొలి పండుగ గా జరుపుకుంటామని,అదేవిధంగా ఈ కార్యక్రమం పట్టణంలో ఐదు రోజులు జరుగున్నదని,ఈ ఐదు రోజులు ప్రతిరోజు సాయంత్రం 7 గంటల నుండి రాత్రి 10 వరకు దేవుని సన్నిధిలో భజన కార్యక్రమం, మరియు ఐదు రోజులు అన్నదాన కార్యక్రమం ఉంటుందని, ప్రతిఒక్కరు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరుగుతుందని భక్తులు కోరారు.ఈ కార్యక్రమంలో పులి శ్రీనివాసుల రెడ్డి,విజయలక్ష్మి భక్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సిపి రాష్ట్ర మేధావుల విభాగం కార్యదర్శిగా రాజన్ ..




శ్రీరంగరాజపురం : స్వర్ణ సాగరం: (ఆగస్టు 29)

వైఎస్ఆర్సిపి పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు శ్రీరంగరాజపురం మండలానికి చెందిన వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు రాజన్ నియమిస్తున్నట్లు పార్టీ కేంద్ర కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది. ఈ సందర్భంగా రాజన్ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తాను పార్టీ అభివృద్ధికి చేసిన సేవలను గుర్తిస్తూ మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి, రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి, గంగాధర్ నెల్లూరు వైఎస్ఆర్సిపి ఇన్చార్జి కృపా లక్ష్మి కి కృతజ్ఞతలు తెలిపారు. గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ, గ్రామస్థాయిలో వాటిని బలోపేతం చేస్తామన్నారు, రానున్న స్థానిక ఎన్నికల్లో భాగంగా వైఎస్ఆర్సిపి కొట్టు కోల్పోకుండా పార్టీ అభ్యర్థుల కృషికి తన వంతు కృషి, పాత్ర పోషిస్తానన్నారు . గంగాధర నెల్లూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి కన్వీన కృపాలక్ష్మి విజయానికి కృషి చేస్తానన్నారు. గ్రామస్థాయిలో వైఎస్ఆర్సిపి నాయకులు మధ్య నెలకొన్న విభేదాలను పక్కనపెట్టి పార్టీ అభివృద్ధికి కష్టించి పని చేయడానికి సిద్ధంగా ఉన్నామని పిలుపునిచ్చారు.

## పాత రేణిగుంట లో శ్రీ వరసద్ది వినాయక యూత్ చవితి వేడుకలు

### వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించిన శ్రీ వరసద్ది వినాయక యూత్



రేణిగుంట స్వర్ణ సాగరం ఆగస్టు 29

సింగిల్ విండో చైర్మన్ భాస్కర్ రెడ్డి వినాయక చవితి వేడుకల్లో పాల్గొన్నారు. ఉదయం గణనాథుని కి ప్రత్యేక పూజలు నిర్వహించారు.నిర్వాహకులు సింగిల్ విండో చైర్మన్ గా భాస్కర్ రెడ్డి తీర్థ ప్రసాదాలు అందజేసి, ఆలయ మర్యాదలు చేశారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఈ చవితి పర్వదినాన గణనాథుని ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని, ఆయురారోగ్యాలు, సకల సంపదలు సిద్ధించాలని, సకల శుభాలు కలగాలని ఆకాంక్షించారు. ఆ విఘ్నేశ్వరుడి దయతో అన్ని విఘ్నాలు తొలగిపోయి, ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని, విజయాలు సిద్ధించాలని, గణనాథుని కరుణా కటాక్షాలతో ప్రతీ కుటుంబం సుఖ సంతోషాలతో అభివృద్ధి చెందాలని అభిలాషించారు. వినాయకచవితి పండుగ సందర్భంగా ప్రజలకు, కూటమి నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు వినాయకచవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ గజేంద్ర రెడ్డి, జనార్ధన్ రెడ్డి, మధు, ఎం. భాస్కర్ రెడ్డి, వి.మౌళివర్ధన్ రెడ్డి, భరత్ కుమార్, మహీందర్ రెడ్డి, సురేంద్ర, లోకి, జ్యోతి, హరి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి పార్టీ కార్యకర్త ఆవేదన



స్వర్ణ సాగరం నాగలాపురం ఆగస్టు 29:

తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం నాగలాపురం మండలంలో సీనియర్ నాయకులు ఒక్కొక్కరు నాలుగుసార్లు పదవులు అనుభవించిన ఇంకా పదవిఆశ అనేది ఆగలేదు.నాగలాపురం మండలంలో 25 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడుతున్న నాయకుడు నేను.ఇంతవరకు ఏ పదవి ఆశించలేదు అనుభవించలేదు,పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు పార్టీ కోసం కష్టపడ్డాను ఇప్పుడు పదవి అనుభవించడానికి అవకాశం వచ్చింది కనుక ఎలుమలై అనే నేను సురుటుపల్లి బోర్డ్ మెంబర్గా అవకాశం కల్పించాలని కోరుతున్నాను.నాగలాపురం మేజర్ పంచాయతీలో దాదాపు 30 సంవత్సరాలుగా మొదటి వార్డ్లో కాంగ్రెస్, వైఎస్ఆర్సిపి మాత్రమే గెలిచేది కానీ వైయస్సార్సీపి హవా ఉన్నప్పుడు కూడా ప్రజలు నాపై నమ్మకం ఉంచి నా భార్య లునశ్రీ ఏలుమలై ను తెలుగుదేశం పార్టీ ఒకటవ వార్డ్ నెంబర్ గా 41 ఓట్ల మెజారితో గెలిపించారు.ఇప్పటికైనా పార్టీ అధిష్టానం పార్టీ నాయకులు ఆలోచించి పార్టీ కోసం కష్టపడే నాలాంటి చిన్న నాయకులను గుర్తిస్తే భవిష్యత్తులో మరింత పార్టీ కోసం కష్టపడతాము.ఇప్పటికైనా పార్టీ అధిష్టానం పార్టీ నాయకులు ఆలోచించి పార్టీ కోసం కష్టపడే నాలాంటి చిన్న నాయకులను గుర్తిస్తే భవిష్యత్తులో మరింత పార్టీ కోసం కష్టపడతాము. కావున ఇప్పటికైనా సీనియర్ పార్టీ నాయకులు,జిల్లా నాయకులు పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలను గుర్తించి పదవులు అందే విధంగా చూడండి.

## భైరవరం గ్రామంలో 50 వేల రూపాయలు పలికిన వినాయక స్వామి లడ్డు



స్వర్ణ సాగరం – వెంకటగిరిటౌన్, ఆగస్టు, 29.

బాలాయపల్లి మండలం భైరవరం గ్రామంలో ఈసారి జరిగిన వినాయక చవితి దేవుడు లడ్డు యాలం పాట లో 50000 రూపాయలకు దక్కించుకున్న మంగళపూరి సురేష్, పట్టపు శ్రీనివాసులు, పల్లిపాటి మస్తానయ్య ను గ్రామస్తుల అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ వినాయక స్వామి ఆశీస్సులు మా కుటుంబాలపై మరియు గ్రామ ప్రజలపై ఎల్లవేళ ఉంటాడని నమ్మకంతోనే మేము లడ్డుని వేలం పాటలు దక్కించుకుందామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏడుకొండలు, వెంకటేష్, శివ, నల్లగట్ల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## కుమ్మరకుంట వారి పెళ్ళిసందడికి హాజరైన వైసీపీ ఇంచార్జి దద్దాలు- మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్





కనిగిరి స్వర్ణ సాగరం ఆగస్టు 29

కనిగిరి మైత్రి ఫంక్షన్ హాల్ నందు కనిగిరి మండలం గురవాజీపేట వాస్తవ్యులు కుమ్మరకుంట ఏసురత్నం - కుమారి గార్ల కుమారుడు చిట్టిబాబు వెడ్స్ సౌందర్యల పెళ్ళి సందడికి కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్, మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిశుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో షేక్ అబ్దుల్ గఫార్, మడతల కస్తూరి రెడ్డి, సూరసాని మోహన్ రెడ్డి,వైసీపీ రాష్ట్ర ఎస్సి సెల్ కార్యదర్శి కటికల వెంకట రత్నం, వెంకయ్య, గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి,డాక్టర్స్ విభాగం అధ్యక్షులు డాక్టర్ ఆవుల కృష్ణారెడ్డి,వెలిగండ్ల యువ సర్పంచ్ తాతపూడి సురేష్, తాతపూడి నాని,మున్సిపల్ వైస్ చైర్మన్ రాచపూడి మాణిక్యరావు,కౌన్సిలర్ తమ్మినేని సుజాత,డాక్టర్ రామకృష్ణారెడ్డి, ముల్లంగి శ్రీహరి రెడ్డి, మల్లెల యాకోబ్, రామచంద్రపు ఐజాక్ , నవకుమార్,కుమ్మరి కుంట దయానందం, కుమ్మరి కుంట బాబు, కుమ్మరి కుంట రవి, రంగయ్య, అయిమల్ల నాగమణి, షకీల ,సుస్మిత, భాను, భూతపాటి తపాటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయకుడిని దర్శించుకున్న అధికారులు



కనిగిరి స్వర్ణ సాగరం ఆగస్టు29

పర్యావరణహితమైన మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించడం ద్వారా యువతకు ఆదర్శప్రాయంగా నిలిచిన విగ్రహ దాత దొడ్డా సురేష్ రెడ్డి గారిని కనిగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి జి. కేశవర్ధన రెడ్డి, సబ్ డివిజనల్ అధికారి సాయి ఈశ్వర్ యశ్వంత్ మరియు మున్సిపల్ కమిషనర్ పిల్లి కృష్ణమోహన్ రెడ్డి సంయుక్తంగా అభినందించారు. కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి అభీష్టం ప్రకారం కనిగిరి కొత్త పేట కరణం బజార్ వద్ద ప్రతీష్టించిన మట్టి వినాయకుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ పర్యావరణానికి హితమైన మట్టి వినాయకుల ప్రతిష్ఠాపన సమాజానికి అవసరమని, యువత ఈ మార్గంలో ముందుండి నడిస్తే పట్టణం మొత్తానికి స్ఫూర్తి కలుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కనిగిరి సబ్ ఇన్స్పెక్టర్ శ్రీరామ్, దొడ్డా వెంకట సుబ్బా రెడ్డి, కృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాలల సమగ్ర అభివృద్దే బంగారు బాల్యం లక్ష్యం

### తహసీల్దార్ రవిశంకర్




కనిగిరి స్వర్ణ సాగరం ఆగస్టు 29

బంగారు బాల్యం కార్యక్రమం విజయవంతంగా ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం కనిగిరి మండలం ఎరువారి పల్లి గ్రామంలో బంగారు బాల్యం కమిటి, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో బాలల హక్కులు, బాల్య వివాహాల నివారణ, విద్యా ప్రాధాన్యత, బాలికల రక్షణ వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించబడింది. ర్యాలీలో సచివాలయం సిబ్బంది, విద్యార్థులు, మహిళా సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొని నినాదాలతో ప్రజల్లో చైతన్యం కలిగించారు. ఈ సందర్భంగా కనిగిరి తహసీల్దార్ ఎ. వి రవిశంకర్ మాట్లాడుతూ బాలల సమగ్రాభివృద్దే బంగారు బాల్యం లక్ష్యమని అన్నారు. బాలల సమగ్ర అభివృద్ధి కొరకు గత సంవత్సరం ఇదే రోజున మంత్రివర్యులు డోలా బాల వీరాంజనేయులు, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారీయా, నోబెల్ అవార్డు గ్రహీత కైలాస సత్యార్ధి చేతుల మీదగా ప్రారంభించబడిన బంగారు బాల్యం కార్యక్రమం ద్వారా గత ఒక సంవత్సరం కాలంలో అనేక గ్రామాలలో బాల్య వివాహాలు అరికట్టబడి, బాలల హక్కులపై అవగాహన విస్తృతమైందని అన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ దమ్ము వెంకటయ్య, ఆర్ ఐ సుధాకర్,వి ఆర్ ఓ ప్రసాద్ రెడ్డి,ప్రధానోపాధ్యాయులు సాంబశివ ప్రసాద్, గ్రామ బంగారు బాల్యం కమిటి సభ్యులు,గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు,రిటైర్డ్ ఎం ఈ ఓ నాగిరెడ్డి, సచివాలయం సిబ్బంది,ఐ సి డి ఎస్ సిబ్బంది,మహిళా సంఘాలు,గ్రామస్థులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బంగారు నెమలి వాహనము పై విహరించిన గణనాథుడు









కాణిపాకం, ఆగస్టు 29 : స్వర్ణ సాగరం

కాణిపాకం బంగారు నెమలి వాహనంపై విహరించిన గణనాథులు. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉదయం నెమలి వాహనము ఉభయదారులు కాణిపాకం చిన్నకాంపల్లి కొత్తపల్లి చీరపల్లి అగరంపల్లి వడ్రంపల్లి దామరగుంట కురపల్లి గ్రామాల రెడ్డి వంశస్థులు అందరూ కలిసి ఆలయానికి నెమలి వాహనము ఉభయదారులుగా ఉన్న వీరు ఉదయం ఆలయానికి వివిధ రకాల పుష్పాలు ఉభయ వరుస తీసుకురాగా వాటితో అభిషేకాలు నిర్వహించిన ఆలయ అర్చకులు, రాత్రి



బంగారు నెమలి వాహనము ఉభయదారులుగా ఉన్న రెడ్డి వంశస్థులు అందరూ కలిసి ఉభయముతో రాగా పూజా కార్యక్రమం నిర్వహించి అనంతరం స్వామివారిని బంగారు నెమలి వాహనము పై ఉంచి పుష్పాలతో అలంకరించిన ఉభయదారులు అనంతరం స్వామి వారు మాడవీధులలో విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు భక్తులు స్వామి వారికి హారతులు పడుతూ కొబ్బరికాయలు కొట్టి స్వామివారిని దర్శించుకున్నరు . ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు,వీరితో పాటు పలు రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారి సేవలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.

## కామ్రేడ్ షేక్ అబ్దుల్ బషీర్ సేవలు చిరస్మరణీయం





కనిగిరి స్వర్ణ సాగరం ఆగస్టు 29

దివంగత నేత కామ్రేడ్ షేక్ అబ్దుల్ బషీర్ చిరస్మరనీయుడని మునిసిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. కనిగిరి ఎన్జీవో కార్యాలయంలో శుక్రవారం అబ్దుల్ బషీర్ గారి 5వ వర్ధంతిని ఎన్జీఓ సంఘాలు, నాయకులు, కుటుంబ సభ్యులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మునిసిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ ఉద్యోగ వర్గాల అభ్యున్నతి ఎనలేని కృషి చేశారని కొనియాడారు. రాష్ట్ర స్థాయిలో పనిచేసి కనిగిరికి గుర్తింపు తెచ్చిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. సిపిఐ రాష్ట్ర నాయకులు సయ్యద్ యాసిన్, రవీంద్రబాబులు మాట్లాడుతూ నీతి, నిజాయితీ, నిబద్ధత, పోరాట ప్రతిమ గల వ్యక్తి అబ్దుల్ బషీర్ అని కొనియాడారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల పక్షాన సమస్యలు కోసం అనేక పోరాటాలు చేసి విజయం సాధించారని తెలిపారు. ఉద్యోగస్తుల హక్కుల కోసం బషీర్ అనేక పోరాటాలు చేశారని తెలిపారు. అనంతరం బషీర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. గార్లపేట రోడ్డులో గల వృద్ధాశ్రమంలో అన్న



దానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్జీఓ నాయకులు హజరత్ అలీ, సింగంపల్లి రాం ప్రసాద్, కనిగిరి అభివృద్ధి కమిటీ చైర్మన్ ధూళిపాళ్ళ మల్లికార్జున్, వివిధ సంఘాల నాయకులు నాయబ్ రసూల్, గయాజ్, మస్తాన్ వలి, గుడ్ హెల్ప్ రమేష్ బాబు,నవ కుమార్ జలీల్,సుమైర్,హన్ను, బన్ను హరిబాబు, నారాయణ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరు పల్లి కొత్తపాలెం ఉన్నత పాఠశాలలో నేత సంచుల పంపిణీ



కోట స్వర్ణసాగరం ఆగస్టు 29


నెల్లూరు పల్లి కొత్తపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు,అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బందికి శ్రీ సీతారామ ధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో గుడ్డ సంచులు పంపిణీ చేశారు. తిరుపతి జిల్లా వాకాడు మండలం బాలిరెడ్డి పాలెం గ్రామం శ్రీ పట్టాభిరామాలయం కేంద్రంగా నడపబడుతున్న శ్రీ సీతారామ ధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా గుడ్డ సంచులను అందజేశారు. ప్రధానోపాధ్యాయులు కే గిరిధర్ బాబు,విశ్రాంత ఉపాధ్యాయులు పీవీఎస్ నారాయణరావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం దాతలు ఇటువంటి కార్యక్రమాలు చేయడం ముదావహమన్నారు. సంస్థ ప్రతినిధులు దీవి అనంతబాబు,కోన సాయిబాబా స్వామి విద్యార్థులకు నేత సంచులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పరమేశ్వరి,ఎస్.కె కరిముల్లా,ఎస్ కే షౌకత్ అలీ, రాంబాబు అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## నలగాంపల్లిలో ఎన్ పి నవీన్ ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలు.



బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.ఆగస్టు 29

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల పరిధిలోని నలగాంపల్లి గ్రామం నందు శుక్రవారం వినాయక చవితి సందర్భంగా మూడవరోజు అంగరంగ వైభవంగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎన్ పి ధరణి తమ్ముడు ఎన్ పి నవీన్ ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎన్ పి నవీన్ పాల్గొన్నారు. ప్రతి ఏటా జరిపే ఈ వినాయక చవితి పండుగను నలగాంపల్లి గ్రామస్థులు మహిళలు పిల్లలు అత్యధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి పూజా కార్యక్రమాలు నిర్వహించి, కొబ్బరికాయలు కొట్టి, కర్పూర హారతులు ఇచ్చి స్వామివారికి తమ మొక్కుబడులను తీర్చుకున్నారు అనంతరం బిసి యువనాయలు వెంకటేష్,శివ, యువకులు గ్రామస్థుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు వెంకటేష్,శివ,గ్రామస్థులు, యువకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు






# 'మహావతార్ నరసింహ' కలెక్షన్స్.. దేశాన్ని ఏకం చేసిన గర్జన

'మహావతార్ నరసింహ' కలెక్షన్స్ పరంగా రికార్డ్ క్రియేట్ చేసింది. జులై 25న విడుదలైన ఈ యానిమేటెడ్ చిత్రానికి ప్రపంచవ్యాప్తంగా ఆదరణ లభించింది. సినిమా రిలీజై ఆరు వారాలు పూర్తి అయినప్పటికీ కొన్నిచోట్ల హౌస్‌ఫుల్ కలెక్షన్స్‌తో రన్ అవుతుంది. దీంతో ఈ చిత్రం కలెక్షన్స్ పరంగా అరుదైన మైలురాయిని అందుకుంది. ఈ మేరకు చిత్ర యూనిట్ ఒక పోస్టర్‌ను పంచుకుంది. 'మహావతార్ నరసింహ' చిత్రం రూ. 300 కోట్ల గ్రాస్ క్లబ్‌లో చేరిపోయింది. ఇండియా బిగ్గెస్ట్ యానిమేటెడ్ చిత్రంగా నిలిచిందంటూ నిర్మాణ సంస్థ హొంబాలే ఫిల్మ్స్ ప్రకటించింది. దేశాన్ని ఏకం చేసిన నరసింహ గర్జన అంటూ పేర్కొంది. శ్విన్ కుమార్ దర్శకత్వంలో హొంబలే ఫిల్మ్స్ సమర్పణలో శిల్పా ధవాన్, కుశల్ దేశాయ్, చైతన్య దేశాయ్ సంయుక్తంగా 'మహావతార్ నరసింహ' యానిమేటెడ్ చిత్రాన్ని తెరకెక్కించారు. తెలుగులో గీతా ఆర్ట్స్ బ్యానర్ నుంచి అల్లు అరవింద్ విడుదల చేశారు. కేవలం తెలుగులోకే రూ. 47 కోట్ల నెట్ రాబట్టి రికార్డ్ క్రియేట్ చేసింది.

# వాడి ప్రేమకథలో వేలు పెడితే ఇలాగే ఉంటుంది.. 'మోగ్లీ' గ్లింప్స్



రోషన్ హీరోగా నటిస్తున్న చిత్రం 'మోగ్లీ' తాజాగా ఈ చిత్రం నుంచి గ్లింప్స్ విడుదలైంది. రాజీవ్ కనకాల- సుమ వారసుడిగా చిత్రపరిశ్రమలో ఎంట్రీ ఇచ్చిన రోషన్ 'మోగ్లీ' ప్రేమకథతో వస్తున్నాడు. తాజాగా విడుదలైన గ్లింప్స్ నాని వాయిస్‌తో మొదలౌతుంది. 25 సంవత్సరాలు నిండని ఓ కుర్రాడు 30 మందిని తిండి, నిద్ర లేకుండా పరిగెత్తించాడంటూ నాని వాయిస్‌తో డైలాగ్ ప్రారంభమౌతుంది. వాడు గ్యాంగ్ స్టర్ కాదు, క్రిమినల్ కాదంటూనే వాడి కథేంటో తెలుసుకోవాలంటే మోగ్లీ చూడాలని చెప్పాడు. ఇందులో హీరోయిన్‌గా సాక్షి సాగర్ నటించారు. కలర్‌ఫోటో సినిమా దర్శకుడు సందీప్ రాజ్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు.




# బీర్ అనేది ఒక ఎమోషన్.. ఆసక్తికరంగా తమన్నా కొత్త వెబ్ సిరీస్ ట్రైలర్

ఇటీవలే 'ఓదెల 2'తో ప్రేక్షకులను అలరించిన మిల్కీ బ్యూటీ తమన్నా ఈసారి వెబ్ సిరీస్‌తో అలరించడానికి ప్రేక్షకుల ముందుకు వస్తుంది. నటి తమన్నా బాలీవుడ్ నటి డయానా పెంటీ ప్రధాన పాత్రల్లో వస్తున్న తాజా వెబ్ సిరీస్ 'డు యూ వనా పార్ట్‌నర్' కాలిన్, అర్చిత్‌కుమార్ ఈ వెబ్ సిరీస్‌కు సంయుక్తంగా దర్శకత్వం వహిస్తుండగా.. ప్రముఖ ఓటీటీ 'అమెజాన్ ప్రైమ్ వీడియో' ఒరిజినల్ సిరీస్‌గా ఈ చిత్రం రుపోందుతుంది. ఈ వెబ్ సిరీస్ సెప్టెంబర్ 12 నుంచి స్ట్రీమింగ్ కాబోతుండగా.. తాజాగా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. కార్పోరేట్ జాబ్‌లతో విసిగిపోయిన ఇద్దరు స్నేహితులు స్వయంగా బీర్ తయారు చేసి కంపెనీ పెడదం అనుకుంటారు. ఈ క్రమంలో వారికి ఎదురైన అనుభవాలు ఏంటి అనేది ఈ వెబ్ సిరీస్ స్టోరీ అని తెలుస్తుంది. కామెడీ అండ్ థ్రిల్లర్‌గా ఈ సిరీస్ రాబోతుంది.

# పెళ్లి పీటలెక్కనున్న విశాల్.. హీరోయిన్ సాయి ధన్సికతో నిశ్చితార్థం



కోలీవుడ్ అగ్ర నటుడు విశాల్, నటి సాయి ధన్సిక వివాహ బంధంలోకి అడుగుపెట్టనున్నారు. నేడు విశాల్ విశాల్ పుట్టినరోజు సందర్భంగా వీరి నిశ్చితార్థం చెన్నైలోని విశాల్ నివాసంలో అత్యంత సన్నిహితులు, కుటుంబ సభ్యుల సమక్షంలో జరిగింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఈ జంట తమ ప్రేమ విషయాన్ని మే నెలలోనే వెల్లడించిన విషయం తెలిసిందే. నిజానికి ఈరోజు వీరి వివాహం జరగాల్సి ఉండగా.. నడిగర్ సంఘం భవన(తమిళ ఫిల్మ్ అసోసియేషన్) నిర్మాణ పనులు పూర్తి కావాల్సి ఉన్నందున వివాహాన్ని వాయిదా వేసుకున్నారని తెలుస్తోంది. హీరోయిన్ ధన్సిక విషయానికి వస్తే.. హీరోయిన్ పక్కన జూనియర్ ఆర్టిస్ట్‌గా కెరీర్ మొదలుపెట్టిన ఈ అమ్మడు రజనీకాంత్ కబాలి సినిమాతో ఒక్కసారిగా స్టార్ హీరోయిన్‌గా మారింది. ఈ సినిమాలో సూపర్ స్టార్ కూతురిగా నటించడంతో అందరి కళ్లు ఈ ముద్దుగుమ్మపై పడ్డాయి. అనంతరం తమిళంతో పాటు తెలుగులో ఫుల్ బిజీగా మారింది ఈ అమ్మడు.